# Telugu Jyothi

A Literary Magazine fro
The Telugu Fine Arts Society Inc.

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక



Lord Rama and his brothers dining on thalis of gold. Pahari paintings, 18th Century

**Visit TFAS Home Page http://www.tfas.net ❁ October 2001 – November 2001**

PRSRT BPM
US Postage PAID

Change Service Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/997

తెలుగుజ్యోతి పాఠకులకు,

సీసన్స్ గ్రీటింగ్స్. తె.క.స. దీపావళి కార్యక్రమం నవంబరు 18వ తేదీన జయప్రదంగా జరిగింది. 525 మందికి పైగా వచ్చిన ప్రేక్షకులందరూ కార్యక్రమం చక్కగానున్నదని హర్షించారు. "అతిథిదేవుళ్ళు" నాటకం అందరికీ నచ్చింది. విద్యారంగంలోనే కాక, క్రీడారంగంలోనూ, లలితకళలలోనూ (నృత్య,గాన,పాఠ్య,చిత్రలేఖనం) లేక సంఘసేవ, లీడరుషిప్, జర్నలిజం వగైరా వివిధరంగములలో ముందంజవేస్తున్న మన యువతరానికి ప్రోత్సాహకరంగా దీపావళి కార్యక్రమంలో "యూత్ ఎక్సలెన్స్ అవార్డు" యివ్వడం ప్రత్యేకత.

సార్థకనామధే.యంగా 'కళాసమితి' ఈ సంవత్సరం అవార్డులు- వయొలిన్, భరతనాట్యంలకు కేటాయించింది. కుమారి పల్లవి మూర్తి నృత్యంలోనూ, చిరంజీవి అరుణ్ రామమూర్తి వయొలిన్‌లోనూ అవార్డులందుకుని, తమ నృత్య,వాద్య నైపుణ్యముతో అందరి మన్ననలందుకున్నారు. ప్రతిభావంతులైన యీ యువతీ యువకులకు తె.క.స. శుభాకాంక్షలు. ఓవర్ ఆల్ అవార్డు కు డిసెంబరు 31వ తేదీ లోగా నామినేషను దాఖలు చేయవలసిందిగా కోరుతున్నాము. సంక్రాంతి కార్యక్రమంలో యీ అవార్డు యివ్వగలము.

తానా సభ్యత్వ రుసుము పెరిగినది. వివరాలకు లోపలి పేజీ చూడగలరు. రాజకీయాలకు తూరంగా ఉండాలనుకున్నా, మన నిజజీవితాలలో రాజకీయం ఒక భాగంగా మిళితమైపోయింది. మన స్నేహితులెవరికన్నా ఓటువేసి గెలిపించాలన్నా, ఈశాన్య రాష్ట్రములలోని తెలుగువారి ప్రాబల్యం చూపాలన్నా, మార్చి ఒకటవ తేదీలోగా అందరూ తానా సభ్యత్వం స్వీకరించడం చాలాముఖ్యం.

మీరందరూ వస్తారన్న నమ్మకంతో, వ్యయప్రయాసలకోర్చి యీసారి సంక్రాంతి కార్యక్రమం మరింత చక్కగా క్రొత్తరకంగా తీర్చిదిద్దుతున్నాము. ముఖ్యంగా పిల్లలకు విచిత్రవేషాలంకరణ పోటీలు, నాటికలు.. మన చిన్నారులను ప్రోత్సహించండి. మీ పిల్లల ప్రదర్శనలవగానే వెళ్ళిపోక, కార్యక్రమం చివరివరకూ అందరూ చక్కగా కూర్చుని తిలకించండి.

తె.క.స కార్యవర్గమపు ఎలక్షనులు జనవిరిలో జరుగనున్నవి. యీ సంచికలో సభ్యులందరికీ నామినేషను పత్రం జతపరచడమైనది. నాలుగేళ్ళుగా కష్టించి పనిచేసిన ట్రస్టీలకు కొంత విరామం అవసరం. యువతరంవారిని ట్రస్టీ పదవులకు ప్రోత్సహించడం ధర్మమే. కానీ రెండేళ్ళ కాలం కళాసమితిని కనురెప్పలా కాపాడి, కన్నబిడ్డలా పాలించి, కళకళలాడే కళామతల్లిగా తీర్చిదిద్దగల ఆవేశం, ఆసక్తితో బాటు కనీసం వారానికి 4-5 గంటలకాలం అందివ్వగలవారు ఈ అవకాశాన్ని వాడుకోవాలి. యువతరానికి ఉద్యోగాలలోనూ, సంసారాలతోను ఊపిరాడక కళాసమితి సేవకు వ్యవధి దొరకడం కష్టంకావచ్చు. ఒక విధంగా చూస్తే బాధ్యతలు తీరి, ఉద్యోగాలకు స్వస్తి చెప్పిన 50 ఏళ్ళ యువతులు, 60 ఏళ్ళ యువకులు తమ తెలివితేటలకు సద్వినియోగపరంగా, కాలక్షేపంగా తెలుగు సంఘములను చేపట్టడంలో తప్పులేదు.

నేర్పుతోబాటు ఓర్పు, ఆలోచన, అవగాహన ముఖ్యం. కళాసమితి సభ్యులందరినీ ఆదరించే సేవాసంఘమేగాని, రాజకీయరంగం కాదు. ఈ పదవులకు ఆదాయం లేదు. పలుకుబడి తక్కువ. వ్యయం, ఆత్మసంతృప్తి ఎక్కువ. ఏ పని చేసినా పదిమంది కలిసి, పదిమందితో సంప్రదించి, పదిమంది మంచికోరి చేయాలి. పదిమంది మెప్పు పొందాలి. కార్యవర్గపు ట్రస్టీలకు ప్రత్యేకించి గుర్తింపు లేకున్నా, కళాసమితి పదికాలాలపాటు పచ్చగా ఉండడం ముఖ్యం. ఇది పటిష్టమైన సంస్థ. దీనికి విశిష్టమైన వ్యవస్థ ఉంది. దాదాపు 20 సంవత్సరాలుగా ఎందరెందరో మహానుభావులు చేసిన అవిరామకృషి ఫలితం. వారి కలలపంట కళాసమితి. ఈ సంస్థను పెంపొందించి ద్విగుణీకృతం చేయడం, రానున్న కార్యవర్గం వారి కర్తవ్యం, బాధ్యత.

శ్రీ శ్రీ అన్నట్టు 'సాధించిన దానికి సంతృప్తిని పొంది, అదే విజయమనుకుంటే పొరబాటండి.'. ఆగని ప్రవాహంలా ప్రగతిదారిలో కదలి సాగాలి. సరిక్రొత్త తీరాలను చేరుకోవాలి. వుంటాను. .... జనని

**Accounts:**

***Ugadi 2001: April 21,2001, Saturday at 5.00 PM***
Venue:East Brunswick High School, East Brunswick, NJ
Attendance: 650+ ; Catered from Udupi Restaurant, Iselin, NJ

| Income: | | Expenses | |
|---|---|---|---|
| Door Collections: | $5,855.00 | Food: | $2,000.00 |
| Vendors & Donations | $ 600.00 | Audio: | $ 500.00 |
| Membership Income: | $1,725.00 | School Rental: | $1,800.00 |
| | | EBC (AD) | $ 200.00 |
| | | Musician: | $ 100.00 |
| | | Stamps: | $ 238.00 |
| | | Flyers: | $ 206.00 |
| | | Miscellaneous: | $ 350.00 |
| **Total** | **$8,180.00** | | **$5,394.00** |
| **Net Profit** | **: $1,061.00 + $1,725.00 (Membership)** | | |

***Trimurthy Day 2001: March 10, 2001, Saturday 9 AM - 5 PM***
Venue:Hindu Temple Auditorium, Bridgewater, NJ (Co-Sponsor)
Attendance: 550+ All day ; Lunch by volunteers,
Coordinator: Simantini Kauta

| Income: | | Expenses | |
|---|---|---|---|
| Volunteer Donations: | $2,649.00 | Food: | Vounteers |
| | | Audio: | Free |
| | | Auditorium | Free |
| | | Music Booklets | $ 250.00 |
| | | Orchestra: | $ 100.00 |
| | | Mailing | $ 408.00 |
| | | Trophies | $ 154.00 |
| | | Miscellaneous: | $ 277.00 |
| **Total** | **$2,649.00** | | **$1,189.00** |
| **Net Profit** | **: $1,460.00 (TFAS/Temple - 50/50 $730.00 each)** | | |

TFAS thanks ***all volunteers*** (Food, Audio, Music etc.) for making this event successful. Special thanks to ***Kauta Simantini*** for coordinating the event very diligently. To ***Rathna and Prasad Kasinadhuni*** for their effort and support in preparing the booklet.

***Deepavali 2001, November 18, 2001, Sunday at 12.30 PM***
Venue:Middlesex County Vocational School, East Brunswick, NJ
Attendance: 525+ ; Catered from Dakshin Restaurant

| Income: | | Expenses | |
|---|---|---|---|
| Door Collections: | $4,410.00 | Food: | $2,100.00 |
| Vendors & Donations | $ 515.00 | Audio: | $ 350.00 |
| Membership Income: | $ 580.00 | School Rental: | $1,360.00 |
| | | Tips | $ 100.00 |
| | | Plaques: | $ 165.00 |
| | | Stamps & Flyers | $ 385.00 |
| | | Miscellaneous: | $ 200.00 |
| **Total** | **$5,505.00** | | **$4,660.00** |
| **Net Profit** | **$265.00 + $580.00 (Membership)** | | |

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 18 సంచిక : 5

అక్టోబరు 2001 - నవంబరు 2001



**Board of Trustees 2000 &2001**

**President**
*Dr. Janani Krishna*
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao,*
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Patri Raghava*
16 Fela Dr.
Parlin, NJ 08859
(732) 525-3156
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Satyaveni Rao*
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatipalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr.Chilumula ShanthiKumar*
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com

**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

ఏ సంస్కృతికైనా వేషభాషలు, ఆచార వ్యవహారాలు, సంగీతసాహిత్యనృత్యకళారూపాలు ప్రతీకలుగా ఉంటాయి. కాలక్రమేణా పెరుగుతున్న వాతావరణాన్ని బట్టి, సమకాలీన సమాజాన్ని బట్టి వేషంలోనూ ఆచార వ్యవహారాలలో మార్పులు రావడం సహజం. కానీ భాషా, కళారూపాలను ఆదరించకపోతే ఆ సంస్కృతి కలకాలం ఎలా నిలుస్తుంది? వాటిని నిలబెట్టుకోవాలనే తపన మనలో ఉండవలసిన అవసరం లేదా? మనుష్యులంతా ఒకటేననే భావన మంచిదే. కానీ అందరి రూపురేఖలు, హావభావలాస్యాలు ఒకటి కావే! ఈ మధ్య కొన్ని సందర్భాలలో రూపురేఖలను బట్టి కొన్ని అమానుషకృత్యాలు జరిగాయి.. ఆ సమయాలలో రూపురేఖలు వేరైనా భావాలు ఒకటేనని వారి వారి సంస్కృతులలో గల సుహృద్భావాలను, తారతమ్యాలను తెలియజెప్పడానికి ఒకరే కాకుండా, పదిమంది కలిస్తే బాగుండదూ! దీన్నే సంఘం అంటారు.. ఇతరులకు హాని కలిగించకుండా వారి వారి సంస్కృతులను పరిరక్షించుకుంటూ, ఇతర సంస్కృతులతో నేస్తం కలిపి జీవించడంలో ఆనందంలేదూ! మీరే ఆలోచించండి.

తెలుగు కళాసమితి ఎన్నికలు జరుగుతున్నాయి.. క్రొత్త కార్యవర్గం వస్తుంది. క్రొత్త క్రొత్త భావాలు, సరిక్రొత్త ప్రణాళికలు ఆవిర్భవిస్తాయి. క్రొత్తొక వింత, పాతొకరోత అన్న నానుడిననుసరించకుండా, పాతవాటిలోనీ మంచిని గ్రహించి, అవసరమైనచోట మార్పులు చేసి సమితిని పెంపందింపజేయడంలో ఆనందం ఉంది. పరమార్థం కూడా ఉంది. అదేవిధంగా తెలుగు జ్యోతి సంపాదకవర్గంలో చేరడానికి ముందుకు రావాలి. ఇప్పటికింతే మరి.

ఇట్లు, తమ నేస్తం......... కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | అధ్యక్షుని తొలి పలుకు........ | 3 |
| 2. | మామాట...... | 4 |
| 3 | సంక్రాంతి కార్యక్రమ వివరాలు........ | 5 |
| 4. | తెకస ఎన్నికల వివరాలు | 6,7 |
| 5. | తె.క.స. వార్తలు ....... | 9 |
| 6. | దీపావళి కార్యక్రమ వివరాలు......... | 13 |
| 7. | మనమంతా మానవులం..కథ... ఇందిరాదేవి.... | 15-17 |
| 8. | హృదయరాగం... కథ.....పులవర్తి రామారావు.... | 18,19 |
| 9. | సబ్బు - స్వగతం... గేయం... సుప్రభ..... | 19 |
| 10. | Interview with Upendra...... | 20,21 |
| 11. | ఆనాడు .. వ్యాసం... గవరసాన సత్యనారాయణ.. | 23 |
| 12. | నేనూ మనిషినే... గల్పిక... పావులూరి సుప్రభ.... | 24,25 |
| 13. | ముక్కుపుడక.... తంగెళ్ళ శ్రీదేవిరెడ్డి..... | 27 |
| 14. | మెఱపులు.. వేమూరి వేంకట రామనాథం....... | 28,29 |
| 15. | స్ప్రింగ్ వచ్చేసింది...గల్పిక... చల్లా సత్యవతి... | 31 |
| 16. | సద్గుణసదస్సు ... గేయం.... అపర్ణ గునుపూడి... | 31 |
| 17. | ఫిరదౌసి... విమర్శన... టి. శ్యామకృష్ణ... | 32,33 |
| 18. | ఆకుపచ్చిని ఊరు.. గేయం.. మహె జబీన్...... | 33 |
| 19. | Matriomonials...... | 34 |
| 20. | Application Form.... | 34 |
| 21. | Butter - Poem... Saraswathi... | 35 |
| 22. | ఎందుకు నా జీవితం.. గేయం... మంత్రవాది..... | 35 |
| 23.. | మనకు బుద్ధి, శుద్ధి లేదు...గేయం..తురగా చలం....37. | |


వేమూరి చంద్రావతి ట్రస్టువారి ప్రతి యేటాతెలుగు జ్యోతిలో ప్రచురించబడే ఉత్తమ వ్యాసం, ఉత్తమ కథల బహుమతులు

ఉత్తమ వ్యాసం.... శ్రీమతి దశిక శ్యామల

ఉత్తమ కథ.... శ్రీమతి రాధిక నోరి.


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.



The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# Telugu Fine Arts Society
# తెలుగు కళా సమితి

## Sankranthi Celebrations

Featuring TFAS - The Next Generation

On Sunday January 20th 2002, 2pm- 6pm.
At the Matawan Regional High School, Atlantic Ave, Matawan, NJ 07747

Entry Donation: Adults 18 and over $10, Seniors/Children (Age 5 & Up): $6
Children under 5 Free

Registration: 1.00 pm. Cultural Program starts at 2pm sharp.
Intermission 3:30 pm to 4 pm. Snacks served - free

Rangoli Competitions: 1pm -3pm
Adults (18 yrs and over) and Children (17 yrs and below)

### CULTURAL PROGRAM

Music: Vocal & Instrumental; Solo & Group
Dance: Classical and Folk - Solo & Group
Drama: by TFAS children
Fancy Dress Competitions: A special attraction - Don't miss it.
'Sankranthi' – A dance ballet presented for TANA by Sudha Devulapalli group.

**School Auditorium will be vacated by 6pm. Please arrive on time**

**For more Information Call:**

**Janani Krishna (732) 957 0404** **Seetha Avatapalli (609) 275 2802**
**Sathyaveni Rao ( 973) 335 7671** **Radha Kasinadhuni (973) 366 2177**

**Directions:**

From 287 and NJ Turnpike: Take GS Parkway South to exit 117 (Hazlet) After the toll continue on the right to RT 35 South. At the 3rd traffic light (K mart Plaza) take right turn onto Bethany road (It becomes Church Street). At the 5th traffic light take right turn onto Atlantic Ave (Methodist Church at the corner). School is on the Right side after the church.

From Route 1 & 18: Follow route 18 South and take route 516 Matawan. Travel through Oldbridge to Matawan. Take right onto route 34 (Dunkin Donuts at the corner). Take first left onto S Atlantic Ave. The school is on the right after the light adjacent to the Church.

---

**Visit TFAS On Web @ www.tfas.net** **Snow Date : Sunday , January 27th 2002**

# Telugu Fine Arts Society
# తెలుగు కళా సమితి

**DEAR TFAS MEMBERS - IT'S TIME FOR TFAS ELECTIONS !**

We request for nominations for 9 trustee positions for the period March 2002- March 2004. The applicants must be members of TFAS for the past TWO years by January 2002. Annual *members shall become life members if they get elected.* Nomination committee has been formed with Chalikonda Ramakrishna, Bandaru Rajarao, Dr.KVRao.You can get applications from Chalikonda Ramakrishna (732 993 0378) or Janani krishna (732 957 0404). *Completed applications have to be sent to Chalikonda Ramakrishna by January 10th 2002.* TFAS well wishers are urged to respond since every member will have to take his/her turn to do his/her share.

TFAS is a voluntary organization - there is no power or politics. The reward is pure satisfaction and possibly some recognition. One has to enjoy community service - accept that no job is too small or big; it is a team work. Availability is the most important requirement along with proper communication, Passion for the job and compassion for the community. Its a great learning experience - one will develop a different vision with diversity in outlook. One should be willing to learn and give sufficient time for this second job. No doubt it would be an extra burden to be a trustee. Please take it seriously with dedication.

There is so much to be done for our community and youth. Give 30 minutes daily / brainstorming. Hands on time between various responsibilities 5+ hrs / week. Stay away from criticisms; learn to appreciate, understand, correct and cooperate with each other. Everyone should be willing to do every job. One should not mind to accept a criticism or comment or a question. Please remember that we are not judged by our peers - we are judged by general public. Develop a positive attitude and keep smiling for PR. Good work will be recognized.

TFAS has served the cultural and literary needs of the Telugu community since 1984. . There are no private or Govt. funds. Its the trustee responsibility to budget each program; every program has to survive on its own merit possibly with a small profit. Improve TFAS funds and membership (our membership is our strength). Improve bilateral relationships with other organizations in the area like CMANA, FIA, Temple, TLCA, TAGDV, HHH, TANA and ATA etc. Honoring dignitaries, writers and artists from India (these are our ambassadors) as well as recognizing people in our community that helped TFAS over the past 20 years. Be impartial to family & friends. Reach out for community needs and emergencies. Start Telugu schools with community help. Improve Telugu Jyothi - make it a national magazine; printing, publishing and mailing is an ongoing job - involves a lot of effort, time and money. As a trustee you need to attend meetings; plan and organize the various programs.

Please remember that TFAS became a mighty association with a lot of effort from our ex-officios and well wishers that volunteered their time and money. Do whatever you can to make it mightier. Without your participation and support TFAS would not have become strong all these years - come forward to serve TFAS as trustees for the next two years term.

**Sangeetha Murthythraya Dinotsavam**
On Saturday March 16th 2002, At the Temple Auditorium, Bridgewater, NJ

**TFAS Ugadi Celebrations**
On Saturday April 20th 2002 at 5pm. *** **MARK YOUR CALENDARS** ****

# Telugu Fine Arts Society

# తెలుగు కళా సమితి

(A tax exempt and not for profit organization)

## TRUSTEE ELECTIONS 2002

(Form to Nominate a Candidate)

Name of the Nominee: ______________________ ______________________
(Last name) (First Name)

Address: ____________________________________________

____________________________________________

Telephone: ______________________ Email: ______________________

Name of the Proposer: ______________________ ______________________
(Last name) (First Name)

Address: ____________________________________________

____________________________________________

Telephone: ______________________ Email: ______________________

Name of the Seconder: ______________________ ______________________
(Last name) (First Name)

Address: ____________________________________________

____________________________________________

Telephone: ______________________ Email: ______________________

I accept the nomination for the TFAS trustee position March 2002 - March 2004. I have been a TFAS member in good standing for the past two years by January 15th 2002. My goals and vision for the future of TFAS are as follows.

Signature and Date

The Proposer and Seconder must be life members of TFAS.
Please send the duly completed Nomination form by December 10th 2001 To:
**Chalikonda Ramakrishna, 1650 Ohio Avenue, North Brunswick, NJ 08902. Tel: (732) 993 0378**

NOMINATING COMMITTEE: Chalikonda Ramakrishna, Bandaru Rajarao and Dr. K.V. Rao

# LIVINGSTON PEDIATRICS

**RAMALAKSHMI YERRAMILLI**
**M.D., F.A.A.P.**

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

<u>తె.క.స. వార్తలు:</u> 30 సంవత్సరాలుగా వికలాంగుల సేవలో ప్రసిద్ధికెక్కిన "హార్ట్ అండ్ హేండ్ ఫర్ ది హేండికేప్డ్" సంస్థ 31 వ సంవత్సర వార్షికోత్సవం, నర్షావర్ష ప్రయుక్త ప్రకారం రాయల్ ఆల్‌బర్ట్ ప్యాలెస్‌లో ఆనవాయితీ ప్రకారం ఘనంగా జరిగింది. దాదాపు 750 మందికి పైగా వచ్చిన ఆహూతులందరూ కవితా పోడ్వాల్ గానమాధుర్యానికి ముగ్ధులైనారు. నూరువేల డాలర్లకు పైగా విరాళములందినవి. ముఖ్యంగా "ఐ ప్రాజెక్టు" విరాళములను (21,000) డా.వి.కె. రాజు గారి ద్వారా విరాళములిచ్చి, ద్విగుణీకృతం చేశారు.

*నవంబరు 3వ తారీఖున* , తె.క.స. జీవితసభ్యులు శ్రీ నరహరి మరియు భారతి  కొండిసెట్టి గారల కుమారుడు సుధీర్ వివాహం పాయల్ గుప్తతో ప్యాలెస్ హోటల్‌లో బంధుమిత్రుల సమక్షంలో కన్నులపండువగా జరిగింది. నూతన దంపతులకు తె.క.స అభినందనలు.

*నవంబరు 4న* మన జీవితసభ్యులు, బ్రిడ్జివాటర్ దేవాలయపు ట్రస్టీ శ్రీ కృష్ణశాస్త్రి, శ్రీ మతి లక్ష్మీవంగూరి గారల ప్రథమపుత్రుడు డా.సంజయ్ వివాహం మేరీలాండ్‌లో సుప్రియతో వైభవంగా జరిగింది. వధువు వైద్యవిద్యనభ్యసిస్తున్నది. సత్యావిశ్వనాథ్ (విషన్ ఆఫ్ ఏషియా)గారి సోదరియొక్క పుత్రిక. డిసెంబరు 2వతేదీ న్యూజెర్సీ ప్యాలెస్ హోటల్‌లో వారి రిసెప్షన్ జరిగింది. చెవులదిరిపోయేలాగా పాటలు, డాన్సులు లేకుండా, హాస్యవల్లరితో ముగించడం అందరికీ నచ్చింది. నూతన వధూవరులకు శుభాకాంక్షలు.

నవంబరు 18 న దీపావళి కార్యక్రమం విజయవంతంగా, అందరూ మెచ్చుకునేలాగా జరిగింది.

నవంబరు 25 న తె.క.స. జీవితసభ్యులు డా.లీల, శ్రీ కృష్ణమోహన్ జోస్యుల వివాహ రజితోత్సవం బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగింది. వారిరువురికీ తె.క.స అభినందనలు.

డిసెంబరు 15న డా. పరిణం శ్రీనివాసరావుగారింట ప్రతియేడు జరిగే క్రిస్టమస్ పార్టీ ఆహ్లాదంగా జరిగింది. ఆహూతులందరనూ షడసోపేతంగా విందుతో బాటు భవిష్యద్వర్తమానకాల సమస్యల గురించిన చర్చలతో ఈ సమావేశాన్ని ఉత్సుకతను కలిగించేవిధంగా రూపొందించడంలో రావుగారు సిద్ధహస్తులు. ఈ సారి వృధ్యాప్యంలో కావలిసిన అవసరాలను గురించి చర్చలు జరిగాయి.

డిసెంబరు 16 న తెలుగు కళా సమితి ముందంజతో డా. జననీ కృష్ణ ఆధ్వర్యంలో న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో ఈ మధ్యనే న్యూజెర్సీ అసెంబ్లీకి ఎన్నికయిన మొట్టమొదటి ఇండియన్ అమెరికన్, తెలుగుదేశంలో పుట్టి వలసవచ్చిన తెలుగువాడు శ్రీ చివుకుల ఉపేంద్ర గౌరవార్థం సుమారు 150 ఆహుతుల సమక్షంలో సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా సెనేటర్ ఫ్రాంక్ పల్లోన్ హాజరై, కేవలం ఆరు శాతం ఇండియన్ అమెరికన్లు ఉన్న ప్రాంతం నుండి శ్రీ ఉపేంద్ర ఎన్నికవడం ఆయన అకుంఠిత దీక్ష, స్వయం ప్రతిభలను నిరూపించిందన్నారు. శ్రీ ఉపేంద్ర మాట్లాడుతూ అమెరికా భారత స్నేహ బాంధవ్యాలను పెంపొందించడానికి మనస్ఫూర్తిగా కృషిచేస్తానన్నారు. ఈ సమావేశనిర్వహణకర్తగా శ్రీ కొల్లూరి రామ్, శ్రీ ఉపేంద్ర పరిచయకర్తగా డా. కిడాంబి రఘునాథ్, ప్రారంభకులుగా డా. శ్రీ మతి జననీకృష్ణ వ్యవహరించారు. ఆహూతులలో పలువురు తానా, ఆటా, ఆపి, బ్రిడ్జ్‌వాటర్ హిందూదేవాలయం, చిన్మయ మిషన్ సభ్యులున్నారు.

### TFAS honors Dr. Kowtha Adinarayana Murthy

Dr. Kowtha Adinarayana Murthy garu (67 yrs) - was born in a village Pedpulivarru in the state of Andhra Pradesh, India. He received a masters degree in mathematics from Osmania University in 1956. He worked at the Indian Statistical Institute, Calcutta for 3 yrs. and served in Indian Army for 5 years. He came to USA in 1968 and received MS (1970) & Ph.D. (1991) in Computer Sciences from Penn State Universtity, State College, PA. He worked in the computer field till 1987 and was forced to stop working due to a heart attack.

Dr. Murthy is the one of the architects of the Telugu Literary and Cultural Association, New York and had actively participated in their activities. He is also a life member of Telugu Fine Arts Society.

His mother died at the age of 39 due to lack of medical help. He wanted to help his village with a medical facility. In 1994, he returned to India and opened a computer institute in his native village in 1996. He bought back his family house and started a hospital in this house, with a MBBS doctor, nurses and 8 beds and a rural ambulance for patient transportation. The hospital has been maintained completely through family resources, his pension fund and social security. There are no other sources except the strong will power and commitment.

TFAS honored Dr. Murthy during the Deepavali program in recognition of his community service and for setting up an example for future generations.



US Congressman Mr. Frank Pallone, NJ Assemblyman-elect Mr. Upendra Chivukula, TFAS President, Dr. Janani Krishna, MC for the evening Mr. Ram Kolluri during the felicitation function for Mr. Upendra on December 16, 2001 at Royal Albert Place, Edison, NJ

OFFICE HOURS BY APPOINTMENT

**SRINIVAS S. VASIREDDI, M.D.**

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

**Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P**
(Female Doctor)
**Experienced Board Certified Pediatrician**





***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***
Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

**TANA Membership Dues:**

For the past 20 years the member associations of TANA paid $1/person annually towards the membership dues. The members received TANA Patrika regularly. The actual cost of TANA Patrika (printing & mailing) is $10/ year/ family.

TANA membership dues have been increased to meet TANA Patrika expenses as follows.

Life Membership (single/ family): $125 (no change)

Biennial Membership: (single only) for member associations ( local associations are responsible to collect and pay these dues) : $10 / person/ two years. ($20 / family - no children)

**TANA members ( Life / Association members) that paid their dues by March 1st 2002 will be eligible to contest and VOTE for TANA elections in 2003.**

TFAS does not have reserve funds to contribute for TANA membership ($10,000 - new fees) People who wish to continue Biennial membership through TFAS are requested to pay their membership dues $10 / person towards their TANA membership - make checks payable to TFAS - TANA membership and mail to Janani Krishna. Deadline Feb 15th 2002.

TFAS members are urged to become TANA life members. Just a friendly advice - organizations are not always political. They were formed for community service & Telugu culture. Power politics & disagreements are a part and parcel of our lives. If you are not a member you cannot voice your opinion; your vote and your opinion are very valuable. If you wish to support a friend in TANA in the next two years or vote for one - you must be active members of TANA. Please think & act prudently.

## Telugu Fine Arts Society
### Announces Youth Excellence Awards

TFAS is proud to announce Youth Excellence Awards for ages 16-24.
The awards are restricted to member children only. Up to Three awards will be given annually at the Diwali program. Our goal is to promote Fine Arts & Community spirit among our children.
The following categories will be considered:

* Academic Excellence -- for High School and/or college graduates.
* Classical Dance (Indian / Western) -- Arangetram & Solo performance required.
* Music: Vocal / Instrumental; Indian/ Western.
* Sports: State level representation.
* Community Service / Political Forum (Voluntary/ School guided)
* Overall Excellence (Vedic Chanting, Telugu Literature, Painting, Journalism, Drama, Photography etc)

Nominations are requested with personal data and a brief description explaining their goals and accomplishments. The awardee will receive a Plaque and a minimum of $200 cash reward.

This is a second notice for the accomplished children from our TFAS family. Please respond by email to the president@tfas.net immediately. Please encourage our youth talent. Anybody can nominate the candidate - please pass this message over to your friends.

Two youth awards were given out during Diwali program for Music and Dance. We have extended the deadline for the overall excellence award up to Dec 31st 2001. We realize that there are many accomplished youth that deserve this award -- we wish to give everyone a fair chance to apply. This award will be given out at the Sankranthi program during January 2002.

NIRMALA AKKAPEDDI, MD

*Board Certified Internist*

**540 Route 10 West**
**Randolph, NJ 07869**
**(973) 328-6870**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*

*On Staff at*
**Morristown Memorial Hospital**





All Smiles

General, Cosmetic & Implant
Dentistry

VISHALI NANDIWADA, D.M.D.

High Quality Personalized Care

**Hours by Appointment**

24 Plaza 9
Englishtown, NJ 07726
(732) 431-2622



Lakshmi Nandiwada
M.D.,F.A.A.P

Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent**
**Medicine**

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted



Prem A. Nandiwada M.D.,M.S.

Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 625-0210**

267 Hobart Street
Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227
Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# TELUGU FINE ARTS SOCIETY

## తెలుగు కళా సమితి

# DEEPAVALI CELEBRATIONS

**On Sunday, November 18th 2001**
**At Middlesex County Vocational Technical High School**
**112, Rues Lane, East Brunswick NJ 08816**

**Members: $10 Non Members: $12 Children (4-18) & Seniors: $6 (Children Under 4 free)**

**Registration and Lunch : at 12:30 pm ; Cultural Program starts at 2:00 pm sharp**

***Film & Classical dances** by Students of Sudha Devulapalli
***Bharathanatyam** by Pallavi Moorthy (Desciple of Padmabhushan Kamala)
***Kathak Dance** by Students of Pandit Satyanarayan Charka
***Folk Dances** by Nitya Chalikonda (Student of Ramya Ramanarayanan)
***Musical Interlude**: Arun Ramamurthy (Violin), Gautam Siram (Mridangam)
"Athidhidevullu" - Full length Comedy Drama (Written by Adivishnu)

- ing: Sarma Chitti, Malathi Ravindra, Ramana Murthy Mallela, Ravindra Garbham,
- Santhikrishna Prayaga - DON'T MISS IT

TFAS YOUTH EXCELLENCE AWARDS - Encourage our Youth Talents

**Special Attraction: DIAMOND Jewellery show by Eurostar Belgium Inc (Kirtilals)**

**For more information call**

| | | | |
|---|---|---|---|
| Dr. Seethala Ramakrishna | (609) 936-9195 | Mrs. Kasinadhuni Radha | (973) 366-2177 |
| Dr. Satyaveni Rao | (973) 335-7671 | Mr. Patri Raghava | (732) 525-3156 |
| Dr. Janani Krishna | (732) 957-0404 | Mrs. Seetha Avatapalli | (609) 275 2802 |
| Mr. Ramana Murthy Mallela | (732) 274-9356 | Mr. Shanthi Kumar Chilumula | (732) 389-3008 |
| Mr. Vishwam Thoga | (732) 396-4860 | Mr. Prasad Rao Neppalli | (732) 251-8326 |

Directions:

1. GSP North or South take exit to NJ Tpk South and follow 3.
2. From 287 south take exit to Rt.1 South and follow 6.
3. From NJ Tpk, take exit 9 to Rt. 18 South, make right onto Rues Lane (Olive Garden)
4. Middlesex County Vocational Technical High School is behind Macy's
5. From 18 North make a left onto Rues Lane through Jug handle before Shell Gas
6. From Rt. 1 North or South get onto Rt. 18 south and follow 3.

**Visit TFAS on Web @ www.tfas.net**


A passion is forever
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fantasy
SONA
JEWELLERS
22 kt Gold
Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com

# మనమంతా మానవులం

- సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, Hyderabad, AP

"ఇగో బాసన్లు తోమి గీడ వెట్టిన - నే బోతున్న. పక్కింట్లకి. ఇన్నవ మల్ల అగో జూసినవ్ సెప్పకుండ బోయిందనేవు" పక్కింటికి అంట్లు తోమడానికి వెళ్తూ రోజూలాగే పాఠం అప్పజెప్పి వెళ్ళింది బాలవ్వ.

ఏదో నవల చదువుతున్న అన్నపూర్ణ విసుక్కుంటూ కేకేసింది. 'మళ్ళీ తొందరగా రావమ్మా! అంట్లునుంచటే పోవాఁకు ఇల్లు చిమ్మడం మరచిపోయి'.

'గట్లనే - గట్లనే' అంటూ గునగున నడుచుకుంటూ వెళ్ళి పోయింది బాలవ్వ. పుస్తకం అలా పట్టుకుని చూస్తూవుండి పోయింది పూర్ణ. కిటికీలోంచి రోడ్డు కన్పిస్తున్నది. ఆరోడ్డు మీద బాలవ్వ పసుప్పచ్చ పట్టంచున్న ఎఱ్ఱని ముతక చీర మోకాళ్ళ దిగువకు కట్టి, మోచేతుల దాకా వున్న ఎఱ్ఱ పట్టంచు నీలిరవికె తొడిగి, తీర్చిదిద్దిన వెడల్పాటి ముడి వేసుకొని, నుదుటి మీద ముంగురులు రేగుతుంటే నిత్య తాంబూల పూరితాలైన ఎఱ్ఱని పెదాలూ, పళ్ళూ మెరుస్తూంటే, నుదుట ఎఱ్ఱని పెద్ద బొట్టూ, చేతిన పచ్చ బొట్టూ సయ్యాటలాడుతుంటే, మెడలో బంగారు గుళ్ళపేరు, చెవులకు రింగుల్లాగా అదోరకం డిజైనుతో వున్న ఆభరణాలు కదులుతూ వుంటే......... అన్నపూర్ణ ఊహలహారం పుటుక్కున తెగింది.

'వాటి పేరేమిటో.. ఆ చెవులకున్న సొమ్ములు బావున్నై. సుజాతకు యిదే మోడల్ కాకపోతే, ఇంతకంటే నాజూగ్గా చేయిస్తే బావుండేట్లుందే..' అనుకుంది.

'ఏమిటో తదేకంగా అటే చూస్తున్నారు, చిత్రకారిణిగారు. మోడల్ కేమైనా వస్తువు దొరికిందా ఏమిటి?'

వెనక్కు తిరిగి చూసింది. ఆఫీసునుంచి ఎప్పుడొచ్చాడో ఆమె భర్త రాజారావు నవ్వుతూ నుంచున్నాడు.

'అబ్బా! మీకెప్పుడూ వేళాకోళమే...' మూతి ముడుచుకుందామె.

ఆమె చిన్నప్పుడు బొమ్మలు వేసేది. పెళ్ళిచూపుల కెళ్ళినప్పుడు ఆమె తండ్రి ఆ విషయాన్ని సగర్వంగా చెప్పాడు కూడాను. కానీ సంసారసాగరంలోనికి దూకినప్పట్నుంచి, ఒక్కరోజు కూడా ఆమె కుంచె ముట్టలేదు.

కాఫీ అందిస్తూ, 'ఏవండీ! బాలవ్వ చెవులకున్న రింగుల్లాంటివి మన సుజాతకు జేయిస్తే బావండవూ?' అన్నది మృదువుగా.

'ఎందుకు బావుండవూ? దివ్యంగా వుంటై' 'అబ్బ ! ఉట్టుట్టి జోక్ వెయ్యకండి. చేయిస్తారో లేదో తేల్చి చెప్పండీ !'

'చేయించడమా?....... నేనా......? ఏమిటీ?... మధ్యమధ్య రంగుల రాళ్ళూ, మాంచి డిజైనూ దుక్కల్లా వుంటై. ఎంత బంగారం పడుతుందో ఏమిటో, అలాంటివి మన మెక్కడ చేయించుకోగలం....?

'ఔన్లెండి, బాలవ్వకున్నంత గొప్ప ఉద్యోగం మీకెక్కడుందీ?........ ఏదో పద్దెనిమిదొందల యాభై రూపాయిల ఉద్యోగమేగా మీదీ?'

'కోపం తెచ్చుకోకు. నే చెప్పేది వినుపూర్ణా! బాలవ్వ నలుగురు కొడుకులూ నాలుగు కంపెనీల్లో పని చేస్తున్నారు. అందరికీ కలిపి ఏడెనిమిదొందల దాకా జీతం వస్తుంది గదా. బాలవ్వ మొగుడు ఎక్కడో తోటపని చేసి పాతిక రూపాయిలు తెస్తాడాయె. నాలుగిళ్ళలో పాచిపని చేసి తనూ సంపాయిస్తోంది అరవైరూపాయలకు పైగా.'

'అయితే.... అయితే ఏమంటారు? వాళ్ళ జనాభా ఎంతా?.. మనమెంత మందిమి?'

'అదిగో మళ్ళీ పోట్లాడుతున్నావు. మొత్తం పదిమంది వుంటారేమో కానీ వాళ్ళింటి అద్దె ఎంత?,,,, పాతికరూపాయిలు. అలాంటి ఇంట్లో నువ్వుండగలవా? అలాగే ప్రతి విషయంలోనూ బేరీజువేసుకొని చూడు. ప్రతి మనిషి ఖర్చూ. పాలఖర్చూ, హోదాఖర్చూ, ప్రతి విషయంలోను వాళ్ళ ఖర్చూ, మన ఖర్చూ... పోల్చి చూడు నీకే బోధపడుతుంది. ఇది నెలాఖరు. మన దగ్గర డబ్బులేదు. రేపు బాలవ్వనడుగు ఓ వందో, యాభయ్యో నీకు అవలీలగా అప్పివ్వగలదు. మన మధ్య తరగతి వాళ్ళ గతి ఇంతే'.

'బావుంది మీ ఉపన్యాసం. మీరు ఎకనమిక్స్ చదవడమేమోగానీ, రోజూ ఈ లెక్చర్లు వినలేక నాదుంప తెగుతోంది. సంపాదించడంలో చూపించరాదూ రాజావారు ఈ తెలివి?' మూతిమూడువంకర్లు తిప్పి, లోనికెళ్ళిపోయింది అన్నపూర్ణ.

ఇంతలో ప్రయివేటు కెళ్ళిన పిల్లలు ముగ్గురూ వచ్చేశారు. వాళ్ళ సంగతి చూసేటప్పటికి. అమ్మా! కొట్టిడి వూడ్సినా! పోతున్నా అని ఓ కేకేసి వెళ్ళిపోయింది బాలవ్వ.

"ఓసినీ ఎప్పుడొచ్చిందీ, ఎప్పుడు చిమ్మిందీ, కసువు పోయిందా అసలు? ఆచేత్తో ఏవస్తువో కొంగుచాటున పెట్టిపట్టుకు పోయినా దిక్కులేదు. ఆ సంగతి ఈయన్తో చెపితే. పనిమనుషులూ తోట మనుషులే. వాళ్ళననుమానించడం, మానవతను అనుమానించడమే. అని ఒక ఉపన్యాసం దంచేస్తారు అబ్బ! బొత్తిగా ఇంటెడు పనీ చేసుకోలేక

ఒక అతుకు అతుకుతారని డెబ్బైలూ, ఎనభైలూ ఇచ్చి వీళ్ళ నా(శయించడమే గానీ ఏం లాభం లేదు. ఆ పనంతా మళ్ళీ తిరిగి చేసుకోవల్సిందే. అనుకుంటూ నిట్టూర్చింది అన్నపూర్ణ'.

ఏమిటమ్మా ఈ బాలమ్మ! "మీరు" అని గౌరవంగా పిలవదు. చివరికి నాన్నగారిని కూడా 'అయ్యగారూ' అని అనదు. 'నువ్వు' అంటుంది, 'అయ్య' అంటుంది. చేశావా? వచ్చావా? ఆడుకున్నవా? అంటూ మాట్లాడుతుంది. 'ఛీ' అంది సుజాత.

అమలాపురం పెద్దమ్మా వాళ్ళింటి కెళ్ళాం చూడూ.... అక్కడ చిన్నపిల్లలంగదా, మమ్మల్ని కూడా 'అబ్బాయిగారూ, అమ్మాయిగారూ, అంటూ ఎంత మన్నించారో అక్కడపని వాళ్ళు, మన బాలవ్వ చూడూ, పైగా ఎప్పుడూ నోట్లో పాన్ ఒకటీ మాటిమాటికీ ఉమ్మేస్తూ ఎబ్బే' పెదవి విరుస్తూ అన్నాడు ప్రభాకర్.

తల్లి మెడచుట్టూ చేతులేసి "అమ్మా! బొద్దున్న నన్ను కొత్తిందమ్మా బాలవ్వ మూడోవాడు రత్నాకర్ ముద్దుగా ఫిర్యాదు చేశాడు.

'నా తండ్రే! నానాయనే. ఎందుకురా నిన్నుకొట్టిందీ - చిదిమితే పాలుగారే నా బంగారుకొండా! దానికి చేతులెలా వచ్చినై నిన్ను కొట్టడానికి? రేవురానీ...... అంటూ కొడుకుని గుండెకు హత్తుకుంది' పూర్ణ.

"అమ్మా నే చెప్పనా ఎందుకు కొట్టిందో? స్కూలునుంచీ దొంగతనంగా చాక్‌పీసు తెచ్చుకుని తింటున్నాడు. అందుకనీ.." ప్రభు చెప్పేశాడు.

"అయితే మట్టుకు? చాక్‌పీస్ తిన కూడదని నేను చెప్పాలిగాని. దానికెందుకసలు? బొత్తిగా యజమానులంటే ఒక వినయం, ఒక భక్తీ ఏమీలేవు. ఇక్కడి పని మనుషులకి. ఛీ, అదే మనవైపు పని మనుషులైతేనా,,,,?" అంటూ ఠక్కున ఆపేసింది, దగ్గర కొచ్చి భర్తను చూసి, లోలోపల ఆమెకు జంకే. అతనలాంటి మాటలు వింటే ఊరుకోడని తెలుసు. డిగ్నిటీ ఆఫ్ లేబర్ - ఎదుటి వాళ్ళని గౌరవించాలి అంటూ గొడవపెడ్తాడనీ తెలుసు. ఎందుకో వంటింట్లో కొచ్చిన రాజారావు ఆ మాటలు వింటూ భార్యవైపు చూసి, తలపంకించాడు. దాదాపు ప్రతి విషయానికీ ఆమె అలాగే అంటూ ఉంటుంది. 'మనవైపు అయితేనా' అని 'చెప్పిలాభంలేదు, అనుభవమ్మీద తనకై తాను తెల్సుకోవాల్సిందే' అనుకున్నాడు ఏదో ఆలోచిస్తూ !

⋆ ⋆ ⋆

"ఇదిగో! మనవైపుకే ట్రాన్స్‌ఫర్ అయ్యింది, సంతోషంగా వుందా?" ఆఫీసునుంచి వస్తూనే కాగితాన్ని భార్య చేతికందించాడు రాజారావు.

"ట్రాన్స్‌ఫర్డ్ టు సోంపేట - బాబోయ్ - సోంపేటే? ఏవిటండీ అంతదూరం ట్రాన్స్‌ఫర్ అయ్యింది - పనిష్మెంట్‌లా? ఎక్కడి హైదరాబాదూ, ఎక్కడి సోంపేటా?",,,,,,, కంగారుగా అంది పూర్ణ.

"పనిష్మెంటే మరి?"

"అదేమిటండీ! మీరేం చేశారూ?"

"ఏం చేశానా? చీటికీ మాటికీ "మనవైపైతేనా అని గిలగిలలాడే భార్యకు మొగుణ్ణయినందుకు"

"ఏమండీ?"

"ఎందుకోయ్ అంతలా బాధపడతావు శ్రీమతీ? ఉన్నమాటేగా! ఇహ అక్కడ జీతం అంటావా ఎలవెన్సుల్లో నూరో నూట యాభయ్యో తగ్గినా బేసిక్ ఒకటేలే? దానికి తగ్గట్టు ఖర్చులు కూడా తగ్గక పోవు.

"అదికాదు మనవేపంటే,,,,,"

"తెలుసు మనవే పోదో కాని అన్నీ మనం కోరుకున్నట్లే జరగవుకదా! మనవేపుకి ఇంకాస్త అవతలికెళ్ళాం - దీనికే ఇంత ఇదై పోవాలా? మరి మీ చెల్లెలూ, మరిదీ ఆస్ట్రేలియా వెళ్ళలేదూ?

"కానీ"......

"కానీలింకెక్కడి వోయ్ ఇప్పుడన్నీ పైసలే"

అంత గాబరాలోనూ రాజారావు జోకుపేలింది. పూర్ణకు నవ్వొచ్చింది,

తర్వాత పదిరోజులకి ప్రయాణమౌతూ.

"వెళ్ళొస్తాం బాలవ్వా" అంటూ ఒక పాతజాకెట్టూ, రెండు రూపాయలూ చేతిలో పెట్టింది పూర్ణ

"బాలవ్వను విడిచి వెళ్ళడమంటే ఏదోలా వుంది" అంటూ తారట్లాడారు పిల్లలు. బాలవ్వక్కూడా కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగినై.

"మంచిదమ్మా! గాడకెళ్ళినంక గింత యాద్ జెయ్యున్ని నన్ను. మీ బాంచన్ కాల్మొక్తా" అంటూ అందరి కాళ్ళకూ దణ్ణాలు పెట్టింది బాలవ్వ వద్దంటున్నా విన్పించుకోకుండా.

అది వానాకాలమేమో సోంపేట చూసిన పిల్లలు ఒకటే గోల "ఏంటమ్మా, ఇంత డర్టీగా వుంది" అని. ఒక మోస్తరు నివాస యోగ్యమైన ఇల్లు అతికష్టంమీద సంపాయించాడు రాజారావు. సెప్టిక్ లెట్రిన్ లేదనీ పిల్లలు గోల పెట్టారు. అలాగే ప్రతి విషయానికీ వాళ్ళని సమాధాన పరచేటప్పటికి తలప్రాణం తోకకి వచ్చింది. వచ్చిన మర్నాడే స్కూల్లో చేర్చారు పిల్లల్ని.

ఆ సాయంత్రం స్కూలు నుంచి వచ్చి, పెరట్లోకెళ్ళి కాళ్ళు కడుక్కుని లోనికి వస్తూనే,

"దొడ్లోవుంది, అది మన పనిమనిషా అమ్మా?" అని అడిగింది సుజాత మొహం చిట్లించుకుంటూ.

"యాక్! ఆ పొగయేమిటమ్మా, చుట్టవాసన అసయ్యంగా, ఛూ,ఛూ!" ప్రభాకర్ విసుక్కున్నాడు.

"ఏంతమ్మా అమ్మాయి జాకెత్తు ఏతుకోలేదు షేమ్‌షేమ్ అని ఆశ్చర్యం అభినయిస్తున్న ముద్దుల చిన్న కొడుకు రత్నాకర్‌ని గబుక్కుని ఎత్తేసుకుని ముద్దు పెట్టుకుంది పూర్ణ.

"అమ్మా! ఆ మొహం నిండా వనుపేమిటమ్మా అలాపులిమేసుకుందీ. ఆ చీర చూడు ఎలా తిప్పితిప్పి కట్టుకుందో సరిగ్గా కట్టుకుంటే బావుణ్ణు, అవునూ, అదేవిఁటీ ఆ ముక్కు మధ్య నుంచీ వేల్లాడేది? బలే తమాషాగా వుందే.... " ,సుజాత గబగబా ప్రశ్నల వర్షం కురిపించింది కుతూహలంగా!

"దాన్ని బులాకీ అనీ, అడ్డబాస అనీ, నత్తు లనీ అంటార్లేవే. ఏం పిల్లలూ ఇంక ఇంట్లోకి రారా ఏవిఁటీ, హార్లిక్స్ వద్దా ఏం? అప్పాయమ్మ ఎదురుగా వుంటే చాలా ఏమిటి?" అంటూ నవ్వింది పూర్ణ.

దాన్ని మట్లాడించాలన్న కుతూహలంతో అడిగింది సుజాత, "నీ పేరేంటి?" నోట్లో చుట్ట తీసి చేత పట్టుకుని, తుపుక్కున ఉమ్మేసి అంది, "నాపేరు అప్పియ్యమ్మ".

"ఛా - ఛా! ఆడవాళ్ళెక్కడైనా చుట్టకాలుస్తారా?" నిర్ఘాంత పోయింది సుజాత.

"చుట్టకాల్చడం సంగతలా వుంచు - నిప్పువున్నకొస నోట్లో పెట్టుకుందేమిటే బాబూ దాని నోరు కాలదా అమ్మా?" 'ప్రభాకర్ ఆదుర్దాగా' అడిగాడు.

చిద్విలాసంగా నవ్వింది అప్పియ్యమ్మ.

"దీన్నే అడ్డ పొగంతారు బాబూ!" అంటూ నోట్లో చుట్ట వుండడం చేత అదోరకం నంగి యాసతో వివరించింది" అప్పియ్యమ్మ.

"అప్పియ్యమ్మా! నీ పేరేం బాలేదు. అంటూ చప్పరించి మా బాలవ్వ తల కాయలనకాల ములేసుకునేది. నువ్వు ఈ తెవి(చెవి) మీద ములేసుకుంతున్నావేంటి?" అడిగేసాడు రత్న.

"నా బాబే! లత్నాల మూతలే నీ మాటలు" అంటూ పిల్లాడి బుగ్గలు పుణికి ముద్దెట్టుకుని "ఏంతంతున్నావయ్యా?" అని అటూ యిటూ చూసి, "ఇదా? దీన్ని కొప్పంతాలు బాబూ?" అని అప్పియ్యమ్మ ఎక్స్‌ప్లయిన్ చేస్తూవుంటే.

"ముదువంగనేర్తురు మూల దాపటికి రా చికుర బంధంబు లీగ జీరు వార"అన్న శ్రీనాథుని పద్యం గుర్తు కొచ్చింది పూర్ణకి.

ఆ రాత్రి పిల్లలకూ భర్తకూ అన్నం వడ్డిస్తోంది పూర్ణ. ఆ రోజే హైదరాబాద్ వెళ్ళిన రాజారావు తిరిగి వచ్చాడు. అతను లేనప్పుడు రత్నకి తీవ్రంగా జ్వరం వచ్చింది. ఆ క్రొత్తవూళ్ళో, ఏం చెయ్యాలో, ఎక్కడికి వెళ్ళాలో తెలియక, కాళ్ళూ చేతులూ ఆడక గిలగిలలాడుతున్న పూర్ణకు అప్పయ్యమ్మ ఎంతో సాయం చేసింది. అప్పట్నుంచీ అప్పయ్యమ్మ మీద పూర్ణకూ, పిల్లలకూ గురికుదిరింది.

రాజారావు ట్రాన్స్‌ఫర్ విషయమై హైదరాబాద్‌లో ప్రయత్నాలు చేశాడు. త్వరలో ట్రాన్స్‌ఫర్ అయ్యేటట్లుంది. కాసేపు భార్యను ఊరించిగానీ, ఆ సంగతి చెప్పదలచుకోలేదు అతను.

సరదాగా మాట్లాడుకుంటూ నవ్వుకుంటూ తింటున్నారంతా.

"ఏవండోయ్, నిజం చెప్పాలంటే హైదరాబాద్‌కి, సోంపేటకీ ఏం తేడా లేదండీ" అంది అన్నపూర్ణ.

"ఆఁ?"

"ఏమిటో ఆ ఆశ్చర్యం?"

"కాక? నాలుగొందలవసంతాలు పూర్తి చేసుకున్న ఆంధ్రరాజధానీ నగరమూ, ఈ ఊరూ ఒక్కటేనంటూంటే.."

"మీరు మరీనూ, అనవసరంగా ఆశ్చర్యాలు పడిపోతూవుంటారు. తెలీక ఇదే మావైపైతే అని అనుకున్నానుగానీ, ఇప్పుడు తెలిసింది. ఎక్కడైనా ఒక్కటేనని. పనిమనుషుల సంగతి చూడండి, ఎంతతేడా వుందో అంత పోలికా వుంది. తిట్లుకూడా ఒకేలావున్నాయ్. అటూ ఇటూ కూడా హిందీ, ఒరియాల ప్రభావం వల్లనే అనుకుంటాను. ఏదైనా కానీయండి............. ఆమె మాట పూర్తి కాకుండానే.......... నాన్నారూ - త్వరగా కానివ్వండి, రేడియోలో మంచి పాటొస్తున్నట్లుంది" చెయ్యికడుక్కోవడానికెళ్తూ ప్రభాకర్ కేక వేశాడు ఉత్సాహంగా.

సుజాతకింకా తొందర! చెయ్యికడుక్కోకుండానే వెళ్ళి ఎడమచేత్తో రేడియో పెట్టేసింది.

"వచ్చిందన్నా వచ్చాడన్నా

వరాల తెలుగూమనదేనన్నా..." అనివినిపిస్తోంది.

విన్నావా అమ్మడూ! పిల్లలకి ఈ సంగతులు కూడా నువ్వే నేర్పాలి. తల్లిగా అది నీ బాధ్యత. యూనిటీ ఇన్ డైవర్సిటీ. నేర్పాలి" అంటూ భార్య తలపై, ఒక చిన్న మొట్టికాయ వేశాడు.

తెలుగే కానీ, తమిళమే కానీ, హిందీ కానీ, ఒరియాకానీ, భాషారాష్ట్రం ఏదైతేనేం మనమంతా భారతీయులం

స్కూల్లో చెప్పిన పాట హమ్ చేస్తూ, రేడియో వున్నగదిలోనికి వెళ్ళాడు ప్రభు.

ఇండియాకానీ, ఆస్ట్రేలియా కానీ, ఇంగ్లాండు కానీ, స్విట్జర్లాండు కానీ, అమెరికా, జర్మనీ, దేశమేదైతేనేం మనమంతా మానవులం, మానవులం మనమంతా.

అంటూ పేరడీ అల్లి, "ఎలా వుంది మన కవిత్వం, పోనీ విశ్వ జనీన దృష్టి" అంటూ కాలర్ సవరించుకుంటూ పోజుపెట్టాడు రాజారావుగొప్పగా ! భర్తపై ప్రేమ ముంచు కొచ్చింది అన్నపూర్ణకు "మీ మొహంలావుంది" అందంగా అంటూ ఆనందంగా నవ్వేసింది.

* * *

(ఆకాశవాణి సౌజన్యంతో)

# హృదయరాగం

– పులవర్తి రామారావు, ISELIN, NJ

ఏమిటి సుప్రభా ? నీలో నువ్వే నవ్వుకుంటున్నావు ? సన్నగా మధురంగా విన్పించింది వెనుక నుండి కంఠం. వచ్చే నవ్వునాపుకుంటూ వెను తిరిగి చూశాను. ఇంకెవరూ సాక్షాత్తూ మా అమ్మే.... నవ్వుతూ నిల్చొని ఉంది. చేతిలో వీణ లేకుండా అదే మొదటిసారి చూడటం. వెంటనే వెళ్ళి పాదాలకు ప్రణామం చేసి వాలిపోయాను. చాలారోజులయినట్లుందమ్మా నిన్ను చూసి, దిగులుగా అన్పించింది. వెంటనే ఆఘమేఘాలమీద బయలుదేరి వచ్చేశాను. ఏమీ అనుకోవు కదా ! ముందుగా నీకు తెలియపర్చకుండా వచ్చినందుకు. అయినా ఇదేమిటి వీణ లేకుండా వచ్చావు ..... ఏమయింది ? పాడి పాడి అలసిపోయిందా అది. లేక నీకే కాసేపు .... విశ్రాంతి తీసుకొందామని అన్పించిందా ? ఏమిటి విశేషం కుతూహలంగా అడిగాను. పకపకా నవ్వటం మొదలుపెట్టింది అమ్మ... నాకు విశ్రాంతి ఏమిటే... విడ్డూరంగా అడుగుతున్నావు. (ఒకరి తర్వాత ఒకరు) అందరూ విన్పించమని అడిగేవాళ్ళే వీణానాదం. ఇక నాకు విశ్రాంతి ఎలా ఉంటుంది ? అయినా వీణ చేతిలో ఉంటే నిన్ను చేరదీయడం ఎలా అందుకని ప్రక్క గదిలో పెట్టి వచ్చాను కాసేపు... నీవు చెప్పకపోయినా, మా రాజహంస కబురు తెచ్చిందిలే (యిచ్చింది) ఎదురు చూస్తున్నానమ్మా ! నీకోసం... అయినా చెప్పలేదు యింకా.... నేను వచ్చే ముందు ఎందుకు అలా నవ్వుకొంటున్నావు. ఎప్పుడూ సీరియస్‌గా ఉండేదానికి అంత నవ్వు పుట్టించిన కారణమేమిటో ? తెరలు తెరలుగా వస్తున్న నవ్వునాపుకుంటూ అన్నాను. ఏమీ లేదమ్మా రాగానే నీవు కన్పడలేదని కాసేపు ఆ పుస్తకాలలోనయినా కాలక్షేపం చేద్దామని ప్రక్కగదిలోకి వెళ్ళాను. ఎవరో ఒక అతను సీరియస్‌గా వీణ సాధన చేస్తూ .... తన్మయత్వంతో పాడుకోవడం చూశాను. ఎవరితను ? ఎక్కడో భూలోకంలో చూసినట్లు అన్పిస్తున్నది. హైస్కూలు రోజుల్లో తెలుగు క్లాసులో ఉండి ఉంటాడా లేక తెలుగు సభలలో ఎక్కడయినా చూసి ఉంటానా అని అనుకుంటూ నిల్చున్నాను తటపటాయిస్తూ. కాలేజీ రోజుల్లో కలవలేదని మాత్రం తెలుసు. అమ్మాయిల కాలేజీలో కదా చదివింది. రాగాలాపన చేస్తూ తలెత్తిన అతడు ఒక్కసారి తడబడిపోయి.. ఎవరు మీరు ? ఎవరి కోసం వచ్చారు.... అని ప్రశ్నించాడు. చచ్చు ప్రశ్న అని మనసులో అనుకుంటూ మా అమ్మ శారదాంబగారిని చూద్దామని వచ్చానండీ .... నా పేరు సుప్రభ.... మీరెవరు ఇంతకీ మిమ్మల్ని చూస్తుంటే ఎక్కడో చాలాసార్లు చూసినట్లు .... కంఠస్వరం విన్నట్లు అనిపిస్తుంది... గానం చాలా శ్రావ్యంగా ఉంది. ఎక్కడ నేర్చుకున్నారు సంగీతం. కుతూహలం పట్టలేక ప్రశ్నలు కురిపించడం మొదలు పెట్టాను..... తెల్లబోయి చూడటం మొదలు పెట్టాడు నన్ను ఎగాదిగా. మా యింటికి వచ్చి .... మా అమ్మను పట్టుకొని...... మీ అమ్మ అంటున్నారు వింతగా ఉంది.... దారిలో మా గీతారాజులేమీ త్రాగటానికి ఇవ్వలేదు కదా! కొత్తవారు కదా ! ఆటగా అమృతం బదులు ఇంకేదయినా యిచ్చి ఉండవచ్చు.... కూర్చోండి. ఎందుకయినా మంచిదని...... చిలిపిగా చూస్తూ... పీటం ఒకటి ముందుకు జరిపాడు. పోజులుకొడుతున్నాడు అనుకుంటూ పైకి మర్యాదగానే చెప్పాను. లేదండీ ఇప్పుడే వచ్చాను. ఇంకా ఏమీ తీసుకోలేదు. అమ్మను చూసిన తర్వాతే అవన్నీ.... వాక్యం పూర్తికాలేదు. చుర చుర చూడటం మొదలుపెట్టాడతను. కాల్చివేసేలా, సూర్యభగవానుడిలా... మరల అమ్మ అంటానేమిటన్నట్లు.... మై గాడ్ ! అనుకున్నాను. ఆ చూపుల్ని చూడగానే గుర్తుకొచ్చింది. ట్యూబ్‌లైట్ బుర్రకు.. మా క్లాసులో సూర్యనారాయణ శాస్త్రి అని ఉండేవాడు. బుద్ధిమంతుడు చాలా...... ఎప్పుడూ అమ్మాయిలవైపు కళ్ళెత్తి కూడా చూడకుండా తన పనేదో తాను చేసుకొంటూ ఉండేవాడు.

అందరూ ముద్దుగా 'సూరి' అని పిలుస్తుండేవారు. అందరికంటే ముందుగా హోమ్‌వర్క్ అన్నీ చేస్తూండేవాడు..... మా తెలుగు మాస్టారుకు కూడా ప్రియ శిష్యుడని తనమీద ఎంతో యిష్టం ఉండేది..... పాటలు, పద్యాలు బాగా పాడేవాడు..... నీ దగ్గర సంగీతం నేర్చుకొన్నాడా అన్పించేది. ఒక్కొక్కప్పుడు నాకున్నట్లే తనకు కూడా భాషాభిమానం ఎంతో ఉండేది. ఎక్కడున్నాడో ఇప్పుడు ఏం చేస్తున్నాడో ఒక్కసారి చూడగలిగితే ఎంత బాగుండును. అనుకుంటూ.... మరల అతని వైపు తిరిగాను. ఇంకా అలాగే చూస్తూ నిల్చున్నాడు మింగివేసేలా.. మితభాషి అయి ఉండాలనుకుంటూ... అల్లరిగా పొంగివచ్చేనవ్వునాపుకుంటూ.... అడిగాను. నేను అడగాలనుకొన్న ప్రశ్న మీరు అడిగారు. విచిత్రంగా ఉంది. మా యిల్లంటున్నారు. తల్లిని చూడటానికి (పుట్టింటికి) వచ్చిన వనితను పట్టుకొని మంచి ప్రశ్నే అడుగుతున్నారు. ఎవరు స్వామీ మీరు. అతడు ఏదో చెప్పబోయాడు.... అంతలోకే... పిలుపు వచ్చింది. ప్రక్క గదిలోనుండి అనుకొంటాను. ఏమిటిరా ఇంకా వీణ దగ్గరే కూర్చున్నావా, లేక వేదపఠనం ఏమైనా ప్రారంభించావా ? అంటూ వినిపించింది. మీ పని తర్వాత చూస్తాను అంటున్నట్లు చూస్తూ... నిశ్శబ్దంగా అవతలకు వెళ్ళిపోయాడు. మా సూరిబాబుని తల్చుకుంటూ నేను ఇటు వచ్చేశాను. ఇప్పుడు ఎలా ఉండి ఉంటాడో... ఏం మార్పులు వచ్చి ఉంటాయో... గుర్తుపట్టగలనా ? జుట్టు కూడా నెరిసి ఉండవచ్చు. అని ఆలోచన రాగానే... సూరికి, రజత కిరీట ధారికి అని ఏదో వాక్యం మొదలు పెట్టింది... నవ్వు ఆపుకోలేకపోయాను. ఇంతలోనే నీవు వచ్చేశావు..... అదీ కథ.. అంటూ ఆపాను. మరల అమ్మే అంటుందేమో 'సోదివాగుడు ఎక్కువయిందని.'

అనుకొన్నంతా అయింది. అమ్మ ముఖం గంభీరంగా అయింది. నీకు రోజురోజుకూ అల్లరి ఎక్కువయిపోతున్నదే. చదువుకునే రోజుల్లో బుద్ధిమంతురాలివని, ఎప్పుడూ పుస్తకాలతోనే గడుపుతావని..... శ్రద్ధగా చదువుతావని అందరూ మెచ్చుకొంటుంటే... పొంగిపోయేదాన్ని... చిన్న వయసులోనే అంత బుద్ధిగా ఉండేదానివి.... పెద్దయిన తరువాత ఎంతపేరు తెచ్చుకొంటుందో అనుకొంటే.... యిప్పుడు... అల్లరి చేయటం మొదలు పెట్టున్నావు... ఏమయింది నీకు... మందలించటం ప్రారంభించింది.

తీరిగ్గా తిట్టవచ్చు..... ఎంత దూరం నుండి వచ్చాను. నిన్ను చూడాలని... ముందు నీవళ్ళో వాలిపోవాలని ఉంది. తర్వాత చెప్తానను తీరికగా నీకు సమాధానం. తెల్లచీరకు భూలోకం నుండి వచ్చిన దుమ్మూ, ధూళీ అంటుతాయని కూడా అనుకోకుండా అమ్మ వళ్ళో వాలిపోయాను. ఎందుకో ఒక్కసారి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి తల్లిని చూడగానే. లోన ఉన్న దుఃఖం అంతా కట్టలు త్రెంచుకొని బయటకు వచ్చినట్లయింది..... కన్నీరు ఆగకుండా కారటం మొదలుపెట్టింది.

పిచ్చి పిల్లా ! ఏదో ఒక్కమాట అన్నానని ఎందుకంత బాధపడిపోతావు. ఇంకా మారలేదన్నమాట. మనసు ఇంత సున్నితమైతే ఇన్ని సంవత్సరాలనుండి... ఎలా బ్రతుకుతున్నావే ఆ భూలోకంలో. నీ ముఖం చూస్తుంటే ఎప్పుడూ ఏదో ఒంటరితనంతో బాధపడ్తున్నట్లనిపిస్తుంది. అమ్మదగ్గర చెప్పుకోలేకపోతే యింకెవరితో చెప్పుకోగలవు చెప్పు. నీ మనసులో బాధ ఏమిటో... అమ్మ లాలనగా కురులు నిమురుతూ... ఆప్యాయత, ఆత్మీయత నిండిన ఆ మాటలు వినగానే ఇంకా కొంచెం ఎక్కువైంది లోపలి దుఃఖం. చీరకొంగుతో కన్నీళ్ళుతుడవటం మొదలుపెట్టింది అమ్మ ఇంకేం మాట్లాడకుండా... కాటుక కరిగి కొంగు కూడా నల్లగా అయిపోయింది.... కన్నీటి మరకలతో.

నెమ్మదిగా లేచి అమ్మవైపు తిరిగాను. అమ్మతప్ప వేరెవరూ కూతురి

ప్రక్కనే రవి.. ఆప్యాయత అనురాగం.. ఆందోళన.. అన్నీ ముఖంలో ప్రస్ఫుటంగా కన్పిస్తూ... "ఒకసారి పోగొట్టుకొన్నాను. అప్పుడు ఏమీ చేయలేక నిస్సహాయుడిగా చూస్తూ ఉండిపోయాను. ఇన్ని జన్మల తరువాత మరల మనల్ని కలిపింది మన అదృష్టం. రెండవసారి కూడా పోగొట్టుకుంటున్నానేమోనని వణికిపోయాను భయంతో... ఇంకేం చెప్తున్నాడో కూడా విన్పించుకునే స్థితి కాదు. చేతిలోకి చేయి తీసికొని అమ్మ ఉందని కూడా చూడకుండా బుగ్గమీద ఆనించుకుంటూ చిరపరిచితమైన స్పర్శ(లా) చల్లగా, హాయిగా అన్పించింది. తృప్తిగా కనులు.... మూతలు పడ్డాయి. నా స్వామి దగ్గరకు చేరాను మరల అని అనుకుంటూ... ఎలాజరిగింది.... ఏమిటి అని కూడా ఆలోచించకుండా... నిద్రలోకి జారిన నాకు..... కలలోలాగా మాటలు దూరంగా విన్పిస్తున్నట్లు గాలిలో తేలివస్తూ... నిన్ను చూచిన దగ్గరనుంచీ దానికి మనసు మనసులో లేదు. ఎవరో ఆత్మీయుడిని చూచినట్లు అనుకొంది. కాని నీవెవరో తెలియటంలేదు. ఎన్నో వందల సంవత్సరాల క్రితంబంధం. మనసు మర్చిపోలేకపోయినా భౌతికంగా గుర్తుపట్టలేక ఏమవుతున్నది తనకు అని విలవిలలాడిపోయింది. ఆ బాధ ఎవరితోనూ చెప్పుకోలేక ఎవరు అర్థంచేసుకొంటారని కష్టపడి ఒక్కతే వచ్చింది. చెప్పుకొనే అవకాశం రాకుండానే నీవు కనిపించావు. ఎవరో సూరిబాబు లాగా ఉన్నావనుకొంది. అల్లరి చేయాలనుకొంది... కాని తన రవి సూరి ఒకరేనని పోల్చుకోలేకపోయింది. కన్నబిడ్డ కష్టం చూడలేక... నిన్ను కూడా ఇక్కడికిపిలిపించాను. కనీసం ఇక్కడైన గుర్తించి నిన్ను చేరుకున్న ఆనందంతో మరల మామూలు మనిషిగా అవుతుందని. నా ప్రయత్నం ఫలించింది. ఇంక ఇద్దరూ కలిసి సంగీత, సాహిత్యాలలాగా జంటగా హాయిగా ఈ జన్మలోనైనా ఉండండి. నీకు వేరే చెప్పనక్కరలేదుకదా ! జాగ్రత్తగా అపురూపంగా చూసుకో.... పూవులాగా... పారిజాత కుసుమంలాగా..... ఇంకేమీ విన్పడడం లేదు ఎంతప్రయత్నించినా... ఏదో చల్లటి గాలి హాయికొలిపే పరిమళం... సన్నగా గాలిలో వీణానాదం... ఎవరిదో చల్లని స్పర్శ... చిరపరిచితమైన కంఠం... శ్రావ్యమైన గానం... కాదు శ్లోకం... శుక్లాంబ్రహ్మ విచారసార పరమాధ్యం... జగద్వ్యాపినీం.... పుస్తకధారిణీం.... అభయదాం జాడ్యాంధకారాపహాం.... హస్తే స్ఫటికమాలికాంచదధతీ... పద్మాసనే సంస్థితా... వందేత్వాం పరమేశ్వరీం భగవతీం బుద్ధిప్రదాం శారదాం.... మనసు తేలిపోతూ ఉంది. ఆపుతున్నట్లు రెండు చేతులు గట్టిగా పొదవుకుంటూ ప్రేమతో గుండెలమీద చేర్చుకుంటూ.. ఆ రెండు గుండెల శబ్దం కలిసి ఒకటే లయగా.... రాగాలాపన సాగింది. పైన వీణానాదానికి తోడుగా... హాయిగా .. రాగాలాపన సాగింది. ఏమిటీ రాగం గుర్తు తెచ్చుకో... ఎవరో నవ్వుతూ అడుగుతున్నారు. భూపాలం అని చెప్దామనుకొని మనసు కొంటెగా జవాబిచ్చింది. 'హృదయరాగం' స్వామీ ! అంటూ నవ్వుల పూవులు రాలాయి. (తోడుగా తీయని ముద్దులు, వెలుగుల వర్షం, విరిసిన పద్మం) అల్లరిపిల్లవే ఏమీ మారాలేదు. ఆజన్మకూ, ఈ జన్మకూ నీ ఆల్లరెలా మన్నించాలో నాకు తెలుసులే... అంటూ క్రిందికి వంగాడు అతను. పలుకుల్ని, అల్లరిని ఆపాలనుకొన్న ఆ పెదవులకు ఊహించని మాధుర్యమేదో దొరికింది. వెలుగుల వర్షం కురిసింది. హాయి పద్మం విరిసింది.

మనసు అర్థం చేసుకోలేరనే యింత దూరం ఒంటరిగా ప్రయాణం చేసి వచ్చాను. (ముందు అమ్మకు ముద్దులు, తరువాత సుద్దులు) అన్నట్లు నీవు పంపినవన్నీ చేరాయి. నీకు దూరంగా సరిగా తిండి కూడా తినకుండా బాధపడుతున్నావని. మెయిల్‌లో మిఠాయిలు పంపించావేమోనని పేకెట్ రాగానే గబగబా ఊడదీశాను. లోపల గిఫ్ట్ పేక్‌లో ఏదో గల గల శబ్దం. ఏమిటా, అని ఆశ్చర్యంగా తీశాను. టెక్నాలజీ పెరిగిన సమయంలో తాళపత్ర గ్రంథాలేమిటో... ర్యాప్‌లో రెండు ఎండిన తాళపత్రాల మీద నీట్‌గా సుప్రభకు కవిరాజవిరాజితం, మానిని..... ప్రేమతో అమ్మ అని వ్రాసి ఉంది. అవి చూడగానే వాయువేగంతో అమ్మ దగ్గరకు వచ్చి ముద్దులు పెట్టేయాలనిపించింది. అందుకే హడావుడిగా వచ్చేశాను. ఎంతో సంతోషంగా ఉందో ఎలా చెప్పను. అంటూ వెంటనే ఆబుగ్గ మీద ఒకటి ఈ బుగ్గమీద ఒకటి ముద్దుపెట్టి చిలిపిగా అన్నాను. ఆ బుగ్గమీదిది కవిరాజ విరాజితానికి. ఈ బుగ్గమీదిది మానినికి ఈ కౌగిలి యతిప్రాసలతో పద్యాలు పంపినందుకు. అడగగానే అమ్మాయి యిలా ఇస్తుందని అనుకుంటే ఎప్పటినుంచో అడిగేదానిని కదా మరి. మరలా మొదలుపెట్టకు దేనికయినా టైమ్ రావాలి అంటావు ప్రతిసారీ. బుంగమూతి పెట్టాను. చిన్నగా తలమీద తట్టి అంది చాలు చాలు గారాలు.... ఇంకేం పనిమీద వచ్చావో చెప్పు. ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. కూతురితోనే కూర్చుంటే అక్కడ ఎదురు చూసే వాళ్ళందరికీ... అంటూ మధ్యలో ఆపింది. తలెత్తి చూశాను. నేను కూడా ఆమె చూస్తున్నవైపుకే ..... నమ్మలేకపోయాను. అదే వ్యక్తి. మరల అమ్మవైపుకే వస్తున్నాడు. నేనున్న స్థితికి కొంచెం సిగ్గువేసింది. చెదరిన జుట్టు.. కరగిన కాటుక... కన్నీళ్ళతో తడిసిన ముఖం... వెంటనే తల త్రిప్పాను కొంచెం. ఇప్పుడే రావాలా ఈ మహాశయుడు మరల యింతకీ ఎవరితడు. అనుకొంటూ... మనసులో ప్రశ్నను పసిగట్టిన అమ్మ చిన్నగా నవ్వుతూ అడిగింది. గుర్తుపట్టావా అంటూ.. గుర్తుపట్టటమా... ఏదో చూసినట్లు ఉంది. ఎవరో తెలియటంలేదు అని చెప్పటానికి మొహమాట పడుతూ... నిల్చుండిపోయా. చూపులు తెలియకుండానే అతనివైపుకు వెళ్ళాయి. ఏదో అయస్కాంతం ఆకర్షిస్తున్నట్లు.. ఏదో పరిచయం ఉన్నట్లు అన్పిస్తూంది. కాని ఎక్కడ చూశానో గుర్తురావడంలేదు. ఎంత ప్రయత్నించినా. చిన్నగా చిరునవ్వు నవ్వాడు. అతను నిర్మలంగా, శాంతంగా ఉన్నవదనంతో, వెన్నెల కురిసేట్లనిపిస్తున్న చూపులు, గుండెలో తెలియకుండానే ఏదో బాధ మొదలైంది. ఏమిటిది ? అమ్మవైపుకు చూశాను సాయం చేయమన్నట్లు... అతను కూడా ప్రయత్నిస్తున్నట్లు చూస్తూ లోపల బాధ ఇంకా ఇంకా పెరుగుతున్నట్లు... గుండె వేగంగా కొట్టుకోవడం... ప్రారంభించింది. పెదవులు అప్రయత్నంగా తెరచుకున్నాయి... రవీ ! నా రవికాంత్..... అడుగు ముందుకు వేశాను. ఏమయిందో తెలియదు. కనులు తెరిచి చూసేసరికి అమ్మ చేతిలో ఉన్నాను.

---

# సబ్బు-స్వగతం

మ.కో.

బద్ధకంబును చూపబోవను భావమందున యెప్పుడున్
ఉద్ది జూపుచు యుల్లసిల్లుదు ఉర్విపైనను నిత్యమున్
బుద్ధియున్నను లేకపోయిన బోధలేమియు జేయకన్
శుద్ధిజేయుదు మేనులన్నియు సూక్ష్మభేదము లెంచకన్.

సబ్బుబిళ్ళగ తాకుచుండుదు సంగతమ్మున దేహముల్
గబ్బునంతయు తీసివేయుచు గంధమిచ్చుచు కాన్కగా
అబ్బురమ్మును కొల్పుచుండెడి అందమెంతయు గాంచినన్
ఉబ్బిపోవను యుల్లమందున ఉత్సహించుచు యెప్పుడున్.

కుల్కుచూపను క్రుంగిపోవను కోపగించను డెందమున్
ఉల్కు చూపక యూరకుందును ఉర్విపైనను త్రోసినన్
పల్కులాడుచు పాటపాడుచు పల్లవించుచు భావమున్
కల్మమంతయు తీసివేయుదు కర్గి పోవుచు నెమ్మదిన్.

సుప్రభ, Morristown, NJ

# Interview with Mr. Upendra Chivukula

Upendra Chivukula is elected to the New Jersey Assembly with a majority of over 13,000 from the 17th district in 2001 State Elections. He is the first generation (naturalized US citizen) Indian and the first Telugu person elected in any state office in the United States. Mr. Chivukula is a highly motivated "do it now" person whose dedication, determination and decidedness benefited every community in which he lived. His humility, sense of fairness and loyalty to his ideas won him the respect of leaders at all levels of government and private sector.

Mr. Chivukula was born in 1950 at Kaushikula Agraharam in Nellore district in Andhra Pradesh, India. After his High School education in Nellore, he graduated in Electrical Engineering in 1972 from College of Engg, Guindy, Chennai, India. He has worked for Ion Exchange India Ltd, Mumbai, India for a couple of years and then joined City College of New York in 1974 and obtained a maters degree in EE. He lives in Somerset, NJ with his wife, Daisy, son Suraj, 24 and daughter Damianty, 21.

Q. Please tell us about your career so fart in the United States?

Ans: After my MS, I worked in CBS TV, New York, NY, 1974-78, Electronic Associates, West Long Branch, NJ. 1978 - 80., Leeds & Northrop, Lansdale, PA, 1980-81., AT&T, Holmdel, NJ, 1981-98. Since 1998 as Director Marketing for Compucom Global Solutions, NJ

Q. When and how did you enter in to politics?

Ans: In 1986, I was the Secretary for New Jersey Chapter Indian American Forum for Political Education and was involved in cultural and community activities and found that none of us are participating in the grass roots level. I contacted NJ State Democratic Party who directed me to contact the county office. I became their volunteer. I have started my work participating in the voter registration drive. One day the Somerset County Executive Committee elected me to the to be their member and this was the starting point of my political career.

Q. What was your motivation behind entering the politics?

Ans: Though NJ state has large number of Indians, very few are active in politics. In particular, people who migrated to US show very little interest towards politics. I wanted to change this scenario and wanted to show that with dedicated effort and social service one can achieve success.

Q. How did you work towards leadership positions in the Democratic Party?

Ans: I became Recording Secretary in JFK Democratic Club in 1992. I also worked for Clinton-Gore campaign in 1992. Democrats have been losing the local elections in Franklin Township for over 12 years and in 1993 when they lost again losing 4 out of 5 positions. When the Chairman resigned, out of the blue I was asked to lead the party. I started analyzing the losses and I found that Democrats vote in large numbers during national elections. Therefore, I decided to change the dates of the elections from March to November which also saves over $50,000 in expense. I started going to the malls during my leisure time and started getting the signatures to change the law. I have put all my efforts and got only 750 signatures. I, then started to knock on the doors and collected over 2500 signatures, enough to put the question on the ballot. Democratic Party in Franklin Township won a landslide victory in 1995. During the victory celebration, the members lifted me over their shoulders and congratulated me for my efforts. I started receiving several interviews and started getting free publicity in the local newspapers, I, then, became a Member of Delegation to Democratic National Convention in 1996 and 2000. I was elected to Franklin Township council in 1997 and in 1998, became Deputy Mayor and in 2000 its Mayor. I was controlling over $200,000 budget for the Township. I initiated several programs and also fought for the open space tax. There was redistricting and Franklin Township was included in the 17th district. I decided to run for the Assemblyman position and defeated three other candidates in primaries. Now, it is history.

Q. How many representatives are there in NJ State assembly?

Ans: New Jersey State is having 20 legislative districts. Each district will have 2 Assemblymen and one Senator making up to 40 and 20 respectively.

Q. We were told that you are the first Telugu person, to be elected for a State assembly. Is this true?

Ans. Yes. I am the first Indian American to be elected NJ State Assembly and perhaps the first person of Telugu origin..

Q. What differences you noticed between politics in India and US?

Ans. Hardwork with good ideas pays in the United States. People want change and are amenable for new ideas and new personalities. You do not have to be rich to enter into politics and achieve successes. I reserve my comments on India. On a lighter note, in the US, politicians gain financially after relinquishing the

office, whereas in India it was told that they gain during the office. (laughter)

Q. Which is the most difficult task, you felt, political leadership or office management?

Ans: In the office you have predefined targets and lean of hierarchy. You need to follow the guidelines set by superiors and answerable to them. But, in politics, it is different and the task is difficult. You are answerable to all the people who elected you and there are many bosses. You should have your own objectives, set goals and work cohesively to achieve them.

Q. What type of support did you get from Indian community in your career?

Ans. In particular getting financial support from Indian community is very difficult. They expect an immediate return on such investment. They do not understand that support in large numbers together with finances is necessary for winning the election. I was fortunate that I was able get good support from Indian community.

Q. Members of Indian community are highly qualified and holding key positions in many professions like business, software, medical, law etc. But we find very few people in politics. What do you think is the reason?

Ans. First generation of Indians are more reserved and they show little interest towards politics. They are not clear about their future. Their main aim is to settle down and make sufficient money. Second generation Indians are showing much more interest towards politics and they need encouragement from their parents.

Q. What is your advice to Indian youth? What should they do to enter into political career?

Ans: First of all they should decide the party they want to work for. Then they should visit local organization of the party, meet them and become volunteers. Build some base and look for some positions. They should get involved in local clubs and attend local community meetings. They should first understand how the system works. Should have an amenable personality. Everyone they meet is different.

Q. What type of support you are expecting from Indians?

Ans: American System works for the people. Majority always dictates the future. They should attend and participate in large numbers in the Township meetings and express their opinions. They should attend the community meetings. I also expect them to give a feed back on my performance. This should help me in changing my direction and way of thinking. They also should tell me what they need and what they want.

Q. What plans do you have to make Indians more prominent in US?

Ans: I will try to get more information added about India in educational curriculum. I will try to help promoting trade with India. I would encourage more and more Indians to enter in to politics.

Q. Why is India is not very prominent in the minds of US people, in comparison to many smaller countries? What is your opinion?

Ans: The career officials at the consulate should work hard and make themselves known to the media much more effectively. They right now lack the public support as the public do not know about their activities.

Q. After Sept 11 incident, the way Americans look at Asian community is changed. Your opinion about what should be the role of Indian community and organizations in this critical time?

Ans: American Indians need to integrate in to mainstream of society. They should become part of local organizations. They should involve themselves in local community activities. Local visibility is very important. Their contributions should be sent through local organizations.

Q. We are honored and delighted a person from Telugu origin becoming the Assemblyman. Do you have any plans to help us all?

Ans: Certainly. I am proud of my heritage. I am thinking about developing a sisterly relationships between New Jersey with several states and Andhra Pradesh is certainly one of them. I will also try to develop cultural centers where our people can participate. Perhaps, I may be visiting India with a delegation and certainly look forward to meet many Telugu persons and personalities.

**(The above interview was conducted by Mr. Anantha Sudhakar Uppala and Dr. Kidambi Raghunath on November 23, 2001. We are publishing this interview in English as there are certain messages which may benefit our youth readers.................... Editor.)**

---

''మరీ తక్కువ విషయాల గురించి మరీ ఎక్కువ తెలిసిన వాడిని నిపుణుడు అంటారు.''

– నికొలాస్‌ము (్రేబటర్

''గు(రుప్పందాలు జరగడానికి కారణం అభి(పాయాలు భేధించడమే''

– మార్క్‌ట్వేన్

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# సంపదలకు నిలయం: ఈనాడు అమెరికా, ఆనాడు భారత్

క్రిస్మస్ సీజను 'థాంక్స్యూ గివింగ్ డే' అంటే ధన్యవాదాలు చెప్పుకునే రోజు నుండి డిసెంబర్ 25వ తేదీనాడు జరుపుకునే క్రిస్మస్ వరకు ఉంటుంది. ముప్పై రోజులపాటు మందుతో కూడిన విందులతో ప్రజలు పండుగను చేసుకుంటారు. బంధువులకు, మిత్రులకు శుభాకాంక్ష సందేశాలను పంపిస్తారు. బహుమతులను ఇచ్చి, పుచ్చుకొంటారు. పిల్లలకు వారు కోరిన ఆటవస్తువుల వగైరాను 'శాంతాక్లాజ్' ద్వారా ఇప్పిస్తారు. 'శాంతా' పట్టుకుని వచ్చిన బహుమతుల పార్సెల్సును క్రిస్మస్ ఉదయమే విప్పి చూస్తారు. పెద్దలు వాటిని పరిశీలించి స్వీకరిస్తారు. లేదా నచ్చని వాటిని తిరిగి సూపర్ మార్కెట్‌కి ఇచ్చివేసి డబ్బును తీసుకొంటారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కదలదు అని మన నమ్మకం. డాలరే దేముడుగా పరిగణింపబడే అమెరికాలో అమ్మకాలు, కొనుబడులు అన్నీ డాలరు ఆధారభూతాలే. ఒక్క డాలరును ఇచ్చి 20 వేల డాలర్ల ఖరీదైన కారును కొనుక్కోవచ్చు. ఒక్క సెంటు (డాలరులో వందో వంతు) తక్కువయితే బేరం పోవచ్చును. అందుకనే వస్తువుల ధరలు 9 డాలర్ల 99 సెంట్లు అని ఉంటుంది కాని పది డాలర్లు అని ధర చెప్పరు. 'సెంటు'కి ఇంత విలువేమిటి అని ప్రశ్నించే వారికి అది డాలరు ఆల్మైట్ అనే దైవం గురించి చెప్పాలి. భారతదేశంలో 'బహురూపాయ'లో 'రూపాయి'ని చూసినట్లే, అమెరికాలో డాలరు నాణెములో దేముడిని చూస్తారు. డాలరులో సెంటు నూరో వంతు గనుక, దాన్ని 'దైవాంశ' సంభూతరాలుగా పరిగణిస్తారు.

మేము నివసించే 'నార్వుడ్' చిన్న ఊరు అయినా మాకు మూడు షాపింగ్ మాల్సు ఉన్నాయి. ఒక్కొక్క 'మాల్'లో విలువైన దుస్తులు, ఆట వస్తువులు, ఆభరణాలు అమ్మే దుకాణాలు చాలా ఉన్నాయి.

అమెరికాలో ఉన్న ప్రతి ఊరుకి ఒక ప్రత్యేకత ఉంటుంది. మా ఊరు ఫలానా విషయంలో గొప్ప అని ఆ ఊరువారు గర్వంగా చెప్పుకుంటారు. మేముండే 'నార్వుడ్'లో ఒక మైలు పొడుగునా అమెరికాలో, యూరోపులో తయారయిన కార్లు అమ్ముతారు. వీటికి పోటీగా జపాను, కొరియన్ కార్లు కూడా అమ్ముతారు. భారతదేశంలో తయారయ్యే 'తాతా' కంపెనీ వారి కార్లు దొరకవనుకోండి. వెయ్యి డాలర్ల నుండి లక్ష డాలర్ల ఖరీదు చేసే కార్లను అమ్ముతారు. ఒక్కొక్క కారు డీలరు దగ్గర వందల కొలది కార్లు అమ్మకానికి సిద్ధంగా ఉంటాయి. ఆర్థిక మాంద్యంలో చిక్కుకున్న అమెరికాలో కార్లు ఎక్కువగా అమ్మాలని కార్ల కంపెనీలు వడ్డీ లేకుండా - జీరో ఇంటరెస్టుతో - అప్పులు ఇస్తున్నాయి.

లక్షల కొలది పెట్టుబడి పెట్టి కార్ల డీలర్లు కారులను 'షో కేస్'లో ఎలా పెట్టగలిగారు? అప్పు చేసి ఇన్ని లక్షల ఖరీదైన కార్లను ప్రజలు ఎలా కొనగలుగుతున్నారు? ఇంత సంపద అమెరికాలో ఎలా చేరింది? అమెరికా సంపన్న దేశమే కాకుండా అత్యంత బలమైన దేశంగా ప్రపంచంలో ఎలా నిలబడింది? గుప్తుల కాలంలో భారతదేశంలో 'స్వర్ణయుగం' ఉండేదట. విదేశీ యాత్రీకులు భారతదేశాన్ని సందర్శించినప్పుడు సామాన్యులు బంగారు నాణాలను వాడటం, బంగారు వస్తువులను సామాన్య స్త్రీలు అలంకరించుకోవటం చూశారు. భారతదేశంలో ఉన్న తమైన సౌధాలు, ఎత్తైన గుడులు, అందులో ఉన్న విగ్రహాలకు అలంకరణ అంతా మణులతో, మాణిక్యాలతో ఉండటం విదేశీ యాత్రీకులు చూశారు. ఆయా దేశాలకు తిరిగి వెళ్లిన తరువాత ఆ దేశ రాజులకు భారతదేశపు సంపదను గురించి తెలిపారు.

అమెరికా ఖండాన్ని కనుగొన్నది క్రిస్టఫర్ కొలంబస్ అని మన పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు చెపుతాం. కొలంబస్ యాత్ర వెనుక ఉన్న గాథను గురించి చెప్పం. జెనోవా నగరం ఇటలీ దేశపు పశ్చిమ తీరాన ఉంది. ఆ నగరంలో చేనేత కార్మికుడుగా జీవిస్తున్నాడు కొలంబస్ తండ్రి డొమెనికో. పదునాలుగవ ఏటనే కొలంబస్ ఓడల్లో పనికి కుదిరాడు. నావికుడుగా తయారయ్యాడు.

విధివశాత్తు తను పనిచేస్తున్న ఓడకు నిప్పంటుకుని సముద్రంలో మునిగిపోయింది. ఈదుకుంటూ పోర్చుగల్ తీరం చేరుకున్నాడు. లిస్బన్ నగరంలో విద్యాధికులు ఉన్నారు. భూగోళ శాస్త్రము, నక్షత్ర శాస్త్రము, భూగోళంపై ఉన్న రాజ్యాల సరిహద్దులను చూపే పటాలను తయారుచేసేవారు లిస్బన్‌లో ఉన్నారు. వారి వద్ద ఎన్నో శాస్త్రీయ విషయాలను అభ్యసించాడు కొలంబస్. కార్డినల్ పియర్ డి అల్లీ రాసిన 'ఇమేజ్ ఆఫ్ ది వరల్డ్' అనే పుస్తకాన్ని, భారతదేశాన్ని సందర్శించిన మార్కోపోలో తీర్థయాత్రల గురించి క్షుణ్ణంగా చదివాడు. అప్పటివరకు భారతదేశం పోవాలంటే తూర్పుగా భూమి మీద ప్రయాణం చెయ్యాలి. లేదా ఆఫ్రికా ఖండం ద్వారా అరేబియా సముద్రం చేరుకుని, పడవల ద్వారా భారతదేశపు పశ్చిమ తీరాన ఉన్న కొచ్చిన్‌కు పోవాలి. కొలంబస్ చేసిన నూతన సిద్ధాంతం ఏమిటంటే భారతదేశం పోవాలంటే పశ్చిమంగా ప్రయాణం చేసి, సముద్రం దాటాలని. ఆ సిద్ధాంతం వెనుక ఉన్న ఆధారాలు, కొలంబస్‌కు అవగాహన అయినవి ఏమిటంటే 1.భూమి గుండ్రంగా వున్నది 2.ఫ్లోరెన్సు నగర శాస్త్రవేత్త పావ్‌లో తోస్కనెల్లి చెప్పినట్లు పశ్చిమ దిశగా ప్రయాణం చేసి భారతదేశాన్ని చేరుకోవచ్చును. 3.పశ్చిమ తిరాన ఉన్న స్పెయిన్ దేశానికి తూర్పు తీరాన ఉన్న భారతదేశానికి మధ్యన ఉన్న భూమి చాలా పెద్దది. 4.బైబిలు ప్రవక్త ఎస్డ్రాస్ (ఝ్యుజూ ఇ్యారీ ్యచి ఉడ్గె 3:1719) చెప్పిన దాని ప్రకారం భూగోళంపైన అధిక భాగం భూమి, తక్కువ భాగం సముద్రం ఉంది. 5.కొలంబస్ వేసిన లెక్కల ప్రకారం స్పెయిన్‌కి భారతదేశానికి మధ్యన ఉన్న భూమి 282 డిగ్రీల పొడవు అయితే, సముద్ర మార్గము పొడవు 78 డిగ్రీలు ఉంటుందని భావించాడు. ఆనాటి లెక్కల ప్రకారం భూమి మీద ఒక డిగ్రీ పొడవు 56 2/3 మైళ్ళు (ఇటాలియన్ మైలు అంటే 1477.5 మీటర్ల పొడవు) అనిన్నీ, 3900 మైళ్లు పశ్చిమ దిశన స్పెయిన్ నుండి సముద్రంపై ప్రయాణం చేస్తే భారతదేశం వస్తుందని. ఈనాటి లెక్కల ప్రకారం అది తప్పు కావచ్చును. కాని స్పెయిన్‌కు పశ్చిమాన 3900 మైళ్ల దూరంలో అమెరికా ఖండం ఉంది. ఆ విషయం కొలంబస్‌కు తెలియదు.

కొలంబస్ సుసంపన్నమైన భారతదేశం చేరుకోవటానికి పథకం వేశాడు. క్రీ.శ.1484 సంవత్సరంలో పోర్చుగల్ రాజుకి నివేదించాడు. పని జరుగలేదు. స్పెయిన్ దేశం వచ్చాడు. ఆ దేశపు రాజైన ఫెర్డినాండుకి, రాణి ఇసాబెల్లాకు భారతదేశ యాత్ర పథకం గురించి వివరించాడు. ఈ పథకాన్ని పరిశీలించమని ఆవిలా మతాధికారి అయిన హెర్నాండోడి తలవేరా ఆధ్వర్యంలో కమిషన్‌కి అప్పజెప్పారు. నాలుగు సంవత్సరాలు కమిషన్ వారు ఆలోచించి కొలంబస్ పథకాన్ని తిరస్కరించారు. నిస్పృహతో ఆంటోనియో మార్షెనా అనే ఖగోళ శాస్త్రజ్ఞుణ్ణి, మార్టిన్ అలాంసో పిన్‌జాన్ అనే ఓడలు నడపగలిగిన వాణ్ని పథకం ఫలించేలా సాయం చెయ్యమని అడిగాడు. కొలంబస్ అడిగిన ఖరీదైన కోర్కెలను మొదట్లో అంగీకరించక పోయినా తదుపరి స్పెయిన్ రాజు వాటిని అంగీకరించి పది లక్షల బంగారు నాణాలను ఇచ్చాడు. మూడు ఓడలు ఆగస్టు 3, 1492 తేదీన పశ్చిమ దిశగా సముద్ర మార్గాన భారతదేశం చేరుకోవాలని బయలుదేరాయి.

కొలంబస్ 1492 సంవత్సరంలో భారతదేశం చేరుకోవాలని బయలుదేరిన సమయంలో భారతదేశంలో ప్రజలు ఐశ్వర్యాలతో తులతూగుతున్నారు. గంగానదీ, సింధునది, గోదావరి, కృష్ణా నదులు ప్రవహిస్తున్న ప్రదేశాల్లో పంటలు పండుతున్నాయి. గాదులు నిండుతున్నాయి. బియ్యాన్ని గుజరాత్‌లో ఉన్న రేవుల ద్వారా ఎడారి ప్రాంతమైన అరేబియా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. నిపుణులైన చేనేత కార్మికులు అందమైన బట్టలను తయారుచేస్తున్నారు. వాటిని యూరోపు దేశవాసులకు ఎగుమతి చేస్తున్నారు. తూర్పు తీరంలో ఉన్న నాగపట్నం, మచిలీపట్నం రేవుల నుండి రంగు బట్టలను జావా, బోర్నియో మొదలగు దీవులకు పడవల ద్వారా ఎగుమతి చేస్తున్నారు. రాజుల ఖజానాలు నిండుతున్నాయి. వాటితో రాజభవంతులు నిర్మించబడ్డాయి. పెద్దసంఖ్యలో సైన్యాలను ఏర్పరచినారు. తినడానికి తగినంత తిండి, కట్టుకోవటానికి తగినంత బట్ట ఉన్న ప్రజలు, ఆటలతో పాటలతో కాలక్షేపం చేస్తున్నారు. నిత్యావసరాలకు ఖర్చు కాగా మిగిలిన డబ్బుతో బంగారు వస్తువులను కొనేవారు.

పాశ్చాత్యులకు కావలసినది వ్యాపారం, లాభం. తూర్పు ద్వీపాలలో ఉన్న మసాలా దినుసులు వారికి కావాలి. భారతదేశంలో ఉన్న బంగారం, మణులు, మాణిక్యాలు కావాలి. వాస్కోడగామా క్రీ.శ.1497-98 సంవత్సరాలలో భారతదేశం పశ్చిమ తీరాన ఉన్న కాలికట్ చేరుకున్నాడు. ఆ తరువాత కబ్రాల్ అనే నావికుడు క్రీ.శ.1500లో కొచ్చిన్ చేరుకున్నాడు. వ్యాపారం నిమిత్తం పోర్చుగీసు ఓడలు అట్లాంటిక్ సముద్రం దాటి, దక్షిణాఫ్రికా దిగువ భాగాన ఉన్న కేప్ ఆఫ్ గుడ్‌హోప్‌ను చుట్టి, మొజాంబిక్‌లో నీటిని, ఆహార దినుసులను ఓడలలోనికి ఎక్కించుకుని, క్రీ.శ.1503లో కొచ్చిన్ చేరుకున్నాయి. పోర్చుగీసు వారు మచిలీపట్నంలో క్రీ.శ.1570 నుండి 1605 సంవత్సరం వరకు వ్యాపారం చేసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. పోర్చుగీసు వారిని మన తెలుగువారు 'బుడతకీచులు' అని పిలిచేవారు. పోర్చుగీసు వారిని పారద్రోలి డచ్ వారు భారతదేశంతో వ్యాపారం చేశారు. మచిలీపట్నంలో డచ్చివారు క్రీ.శ.1605లో వ్యాపార స్థావరాన్ని ఏర్పరచినారు. ఆ తరువాత క్రీ.శ.1611 సంవత్సరంలో బ్రిటిషు వారు పెద్దపల్లి (నిజాం పట్నం)లో, మచిలీపట్నం వ్యాపార కేంద్రాలను ఏర్పరచినారు.

భారతదేశం నుండి మేలైన నూలు వస్త్రాలు, సిల్కు బట్టలు, తెలుగుదేశం నుండి వజ్రాలు, నేత బట్టలు, బియ్యం పశ్చిమాన ఉన్న అరేబియా దేశాలకు, యూరోపు దేశాలకు ఎగుమతి అయ్యేవి. కేరళ ప్రాంతం నుండి యాలకులు, లవంగాలు ఎగుమతి అయ్యేవి. బంగారు, వెండి నాణాలు ఇచ్చి వస్తువులను ఎగుమతి కొనుగోలు చేసేవారు పాశ్చాత్యులు. ఎగుమతుల ద్వారా ప్రజలకు ఆదాయం, ప్రభువులకు సుంకం లభించేది. ఆనాటి సంపద భారతదేశంలో సమృద్ధిగా ఉండేది. ఆ సంపద అంతా ఏమయింది? 'స్వర్ణ భారత్' ఈనాడు 'ఋణ భారత్'గా ఎలా మారింది?

**-డా. గవరసాన సత్యనారాయణ**

NORWOOD, MA

(ఆంధ్రభూమి సౌజన్యంతో, రచయిత అనుమతితో)

# నేనూ మనిషినే

పావులూరి సుప్రభ, MORRISTOWN, NJ

చేతిలో టీ కప్పుతో అలా ద్వారం దగ్గర నిలబడి ఎదురుగా ఉన్న చెట్ల వంకా, పరిసరాల వంక చూస్తూ ఉండిపోయాను.... క్రితం రోజంతా కురిసిన వర్షంతో, నేల తల్లి తాపం తీరిపోయి, ఒక వారం పదిరోజుల నుండి ఉన్న ఎండ తీవ్రత కూడా తగ్గిపోయి, వాతావరణం చల్లగా హాయిగా ఉంది.... మిట్ట మధ్యాహ్నం వేళలో కూడా.......

ఎదురింటి లాన్ మీద స్ప్రింక్లర్ శబ్దం, వెనుక ఇంటివారి పెరటిలో నుండి లీష్ వద్దు, నన్ను స్వేచ్ఛగా తిరగనివ్వండి బాబూ అని వాళ్ళ పెంపుడు కుక్క చేసే మొరుగుడు ... పైన దగ్గరలోనే ఉన్న విమానాశ్రయమునుండి వచ్చి పోయే విమానాల రొదలు ...

ఎదురుగా ఉన్న చెట్ల మీద చిరుగాలికి నెమ్మదిగా ఊగుతున్న ఆకుల గలగలలు, ఆకుల మధ్యగా దూసుకొని వచ్చే కాంతికిరణాలు, కొమ్మలపైన పక్షుల కువకువలు... రోజూ కనిపించే దృశ్యాలే, వినిపించే శబ్దాలే.. గుండెలో నెమ్మదిగా ఏదో అలజడి మొదలైంది... పరిచయమున్న సవ్వడే ... ఎవరో ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నట్లు... అర్థమయింది.... మౌనంగా టీ కప్పు క్రింద ఉంచేసి కలమూ, కాగితాల కట్ట తీసికొని ప్రక్కనే ఉన్న కుర్చీలోకి జారిపోయాను......

గత పద్దెనిమిది ఏళ్ళుగా చూస్తున్నాను ఆతరువును.. క్రింద కుర్చీలో కూర్చున్న నాకు అది నిజంగానే ఆకాశం అంటుతున్నట్లు కన్పిస్తున్నది. నేను ఎప్పటికీ అందుకోలేనంత ఎత్తుకెదిగిన ఆ చెట్టు వయసులో కూడా నా కంటే పెద్దదేనేమో చెప్పలేను... అయినా పచ్చని ఆకుతో నవనవలాడుతూ ఉంది. ఎక్కడా వయసు మళ్ళిన ఛాయలు కనిపించటం లేదు..... నిండుగా, ఠీవిగా, హుందాగా నిలిచిన తీరు చూస్తుంటే ఎక్కడా ఎవరిపైనా కలుగని గౌరవం కలుగుతున్నది.

ఎన్ని ఏళ్ళుగా అక్కడ అలా నిలిచి ఉందో..... ఒక్కరోజు కూడా నాకు యిది కావాలని అడిగినట్లు, ఇది లేదని గొణిగినట్లుగానీ వినిపించలేదు. ఎన్ని వేల పక్షులకు ఆశ్రయం యిచ్చి ఉంటుందో, దాని నీడ క్రింద ఎన్ని జీవులు సేదదీరి ఉంటాయో, అది రాల్చిన గింజలు, కాయలు తిని ఎన్ని జీవులు కుక్షి నింపుకొని తృప్తినొందాయో.... ఒక్కటి కూడా కృతజ్ఞత తెలిపిందని అనుకోను... అయినా ఎప్పుడూ ఎవరూ దానిని గుర్తించలేదని బాధపడినట్లు కూడా లేదు... ఆశించినట్లు కూడా కనబడదు దాని వాలకం చూస్తుంటే.

నేలతల్లి ఒడిలో పుట్టి పెరిగి, అది ఇచ్చిన తీయటి నీరు త్రాగి, ఆతల్లి సహనము, కరుణ కూడా పుణికి పుచ్చుకొన్నట్లుంది. తండ్రిలాగా తనకు వెలుగు వేడిమి నిచ్చి ఎదగటానికి దోహదము జేసిన ఆ సూర్య భగవానుని మాదిరిగానే నిస్వార్థ బుద్ధితో, తన కర్తవ్యము తాను నెరవేరుస్తూ, ఎవరి మెప్పునూ కృతజ్ఞతనూ ఆశించక, జీవితమంతా ఎవరికి అపకారం జేయకుండా, నాది నావారు అనే స్వార్థము లేకుండా ఒక కర్మయోగి లాగా బ్రతుకుతున్న ఆ చెట్టును గూర్చి ఆలోచిస్తుంటే గౌరవము పెరుగుతుంది నిముష నిముషానికీ....

అది, ఇది కావాలనే ఆశలు లేవు. ఒకరు గుర్తించలేదని బాధ లేదు. అందం గురించి, ప్రతిభ గురించి అనుమానాలు లేవు. వయస్సు ముదిరిపోతున్నది, ఉడిగిపోతున్నది..... ఎప్పుడు విరిగిపోతానో, రాలిపోతానో అనే బెంగ ఆవగింజంత కూడా లేదు...... ఇంకొక దానికంటే నిడుపుగా దృఢంగా ఉన్నాననే ఆధిక్యతా లేదు. ఉన్న కాయలు అన్నీ దోచుకొన్నా కిమ్మనదు. కొమ్మలు క్రిందికి వాలాయనో, ఇంటికప్పుకు తాకుతుందనో, లేదా గుబురుగా ఉండే కంటే పైకి పెరిగితేనే అందమనో... ఏ కారణముతోనైనా రంపము బెట్టి పరపర కోసివేసి దాని ఎదురుగానే దాని కొమ్మల్ని ముక్కలుగా నరికివేసినా ఒక కన్నీటి బొట్టు కూడా రాల్చినట్లు, బాధపడినట్లు కనిపించదు... ప్రాణము లేదా? నొప్పి అనిపించదా ? అనిపించినా చెప్పలేకా ? ఒకవేళ బాధతో చెప్పుకొన్నా అర్థము చేసికొనగలదా ఈ మానవ హృదయం ? సాటి మనిషి బాధలనే అర్థము చేసికొనలేము నోరు తెరిచి చెప్పినా. ఇక ఆ చెట్ల బాధ ఏమి అర్థమవుతుంది ?

ఒకరికి ఇవ్వటమే తప్ప యాచించటము దానికి తెలియదు. దాతృత్వమే, పరోపకారమే దాని నైజగుణముగా ఉన్న దానితో తృప్తిగా ఉంటుంది. ఇవ్వగలిగినదంతా ఇస్తుంది. ఇన్ని ఏళ్ళుగా యీ స్వార్థపరుల మధ్యలో బ్రతికినా దాని బుద్ధి కొంచెము కూడా వక్రించలేదు. నిశ్చలంగా, నెమ్మదిగా, నిశ్శబ్దంగా ఒక యోగి మాదిరిగా ప్రశాంతతతో దాని కర్తవ్యం అది నెరవేర్చుకొంటూ జీవిస్తుంది. దాని జీవితమే ఒక తపస్సు. ఒకరు మాట్లాడుతున్నారనీ, మాట్లాడరనీ ఆలోచనలేదు... ప్రేమిస్తున్నారా లేదా అనే ఊహ లేదు. ఒంటరితనము గురించి బెంగలేదు. తోడు కావాలి అనే తపన లేదు. నాది నీది అనే భావము లేదు. సర్వసంగ పరిత్యాగియైన మానవుడిని గుర్తు తెస్తుంది.....

మానవుడు ఎన్ని జన్మలు కృషి చేస్తేనోగాని ఆదశకు చేరుకోలేడు... (అలా చేరుకోవాలనే ఊహ అసలు కలిగితే) కాని ఏ జ్ఞానేంద్రియాలూ, కర్మేంద్రియాలూ లేని ఒక చెట్టుకు ఆ సాధన సహజగుణమైంది.... విచిత్రము కదూ... అనుకోకుండానే ఆలోచనలు చెట్టు పైనుండి మనిషి పైకి మర్లాయి... ఇద్దరికీ ఎంత బేధం ? ఎన్ని పోటీలు, ఎంత స్పర్థ కనిపించకుండా... ఎప్పుడూ ఒకరిని మించిపోవాలనే.... ఉద్యోగాలలో, సంపాదనలో, తాహతులో అన్నిట్లోనూ ఒకరితో ఇంకొకరికి పోటీయే.... కార్లు, ఇళ్ళు, డిగ్రీలు, పదవులు, ఆఖరికి రచనలలో కూడా.....) ఎన్ని ఉన్నా ఎప్పుడూ తృప్తి ఉండదు. ఎప్పుడూ ప్రక్క వాడికంటే ఒక మెట్టు పైన ఉండాలి అనే తపన... ఆ పోటీలలో, పందేలలో గుండె ఆగిపోయి, నలభై యాభై ఏళ్ళకే హరీయన్నా ఏమి అనిపించదు. ఏమైనా అంటే పోటీ లేకుండా నీలో ఉన్న శక్తిపైకి రాదు అనగలరు.....

పూటకు తిండి లేనివారు ఎదురుగా కోట్లాను కోట్లు కనిపించినా ఏమీ అనిపించదు.... వాడి ఖర్మ అంతే...... ఎవరి ఖర్మకు ఎవరు బాధ్యులు ? ఏదో మాకు తోచిన విరాళము మేము ఇవ్వగలము గానీ వాళ్లందరినీ ఉద్ధరించటానికి, ప్రయత్నించటానికి మేమేమన్నా గాంధీలమా ? క్రీస్తులమా ? మదర్ థెరెసాలమా ? షడ్రసోపేతమైన భోజనము చేస్తూ అటువంటి వాడిని గురించి ఎప్పుడైనా తలచుకొంటామా ? క్లోజెట్ నిండా బీరువాల నిండా బట్టలు, చీరలు .... ఏం చేసికోవాలో గూడా తెలియనన్ని ... రోజూ కట్టింది కట్టకుండా కనీసము వంద రోజులు కట్టుకోవచ్చు.... కాని ఒక జత బట్టలతో, వీధులలో తిరిగేవాళ్ళు, గజగజ చలిలో వణుకుతూ ఒక మూల కూర్చుని ఉండే వాళ్ళనుగురించీ ఎప్పుడైనా ఆలోచిస్తామా ? (ఎప్పుడో ఎవరో న్యూస్‌లోకి ఎక్కినప్పుడు తప్ప) ఒక పూట ఇంటికి పిలిచి తృప్తిగా భోజనము పెట్టగలమా ? ఒక జత బట్టలో, కప్పుకోవటానికి ఒక కోటో, దుప్పటో ఇవ్వగలమా ? అబ్బే ! వాళ్ళ ఆకారము చూస్తేనే ఏవగింపు, భయము, జుగుప్స..... ఇంటిలోకి రానిస్తే ..... ఎదురుగా కనిపించేది పట్టుకు వెళ్తే .... లేనిపోని బాధలు కొనితెచ్చుకోవటము గదూ!

అందరిలో దైవం ఉంది. (అని కనీసం నమ్ముతాము. ఆస్తికులైన వాళ్ళు) అన్ని ప్రాణులలోకి ఉత్కృష్టమైన మానవ జన్మ మనది, హృదయము ఉంది, ఆలోచించటానికి మెదడు ఉంది, జీవితము అనుభవించటానికి, ఆనందించటానికి ఇంద్రియాలున్నాయి. కాని ఎక్కడా లేని స్వార్థము, సంకుచితత్వము, ఊహలు, అపోహలు, బాధ, పిరికితనము, దుఃఖము, అశక్తత, చేతకానితనం..... ఈర్ష్య, ద్వేషం, అసూయ, అహంకారం, ఇంకా

ఎన్నెన్నో అవలక్షణాలు.... (మంచి లేదని అనటం లేదు...)

ఆ ప్రకృతి నుండి, చెట్ల నుండి మనిషి నేర్చుకోవలసినది ఎంతో ఉన్నదనిపిస్తున్నది. కానీ ఏం లాభం ? ఇంత వ్రాసీ ఇంత ఆలోచించీ దానికి చదివి వినిపించి తృప్తి పొందగలనా ? దానిలాగా ఉండగలనా ? ఎన్ని జన్మలు తపస్సు చేయాలి ?

అబ్బే ! మళ్ళీ వ్రాసింది పంచుకోవటానికీ, విమర్శలు చేయటానికీ, మాట్లాడుకోవటానికీ, మనసు తెలుపుకోవటానికీ, స్నేహానికీ, ప్రేమకూ, మరలా యీ మనుష్యులే కావాలి...... ఆ చెట్టుకుండే గాంభీర్యం, నిశ్చలత్వం, ధీరత్వం, యోగిలాటి మనస్తత్వం అలవరచుకొందామంటే చేతకాదు.... ఏదో ఒక నిముషములో ఆలోచనలు ప్రక్కదారి పట్టి యిలా అనుకొన్నా చివరకు నాకూ ఒక తోడు కావాలి, నీడ కావాలి, ఉన్నది పంచుకొనటానికి మనుష్యులు కావాలి.... ఎందుకంటే ఏం చెప్పగలను.... ఆఫ్టరాల్ నేనూ ఒక మనిషినే.... ఆ పై చెప్పిన అవలక్షణాలలో కొన్ని కాకపోతే కొన్ని అయినా ఉన్న మామూలు, సగటు మనిషినే.... నాలో ఎప్పుడు మార్పు వస్తుంది ?

అప్రయత్నంగానే చేతిలోని పెన్ను క్రిందికి జారిపోయింది..... ఆలోచనల ప్రవాహానికి అంతరాయం కలిగిస్తూ ప్రక్కనే ఉన్న గులాబి మొక్క దగ్గర ఒక తుమ్మెద ఝుంకారము మొదలైంది... సడెన్‌గా టీ గుర్తుకు వచ్చింది..... కప్పు అందుకొన్నాను..... పూర్తిగా చల్లారిపోయింది..... లోపలినుండి చిన్నగా నవ్వు వినిపించింది.... అర్థమైంది.... ఉదయము రెండు పద్యాలు కూడా ఇవ్వలేదని.... ఒక రెండు పద్యాలిస్తే నీ సొమ్మేంపోతుంది అని గొణిగానని...... ఆమె ఇలా కూర్చోబెట్టి ఎండలో (టీ కూడా త్రాగనివ్వకుండా) వ్రాయించింది..... నవ్వుకుంటూ లేచాను......



## ఇండో - గ్రీకు తులనాత్మక అధ్యయనం

యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్,న్యూఢిల్లీవారి అనుమతితోనూ, సహకారంతోనూ నేను ఉస్మానియా యూనివర్శిటీ తెలుగుశాఖ పక్షాన ప్రధానంగా తెలుగు - గ్రీకు పురాణగాథల భేదసాదృశ్యాలు అన్న అంశంపై తులనాత్మక పరిశోధన జరుపుతున్నాను. దీనితో బాటు ఇండో యూరోపియన్ భాషాశాస్త్రాంశాలు, ఉభయదేశాల తాత్విక దృక్పథాలు, రస సిద్ధాంతం వంటివి కూడా పరిశీలిస్తున్నాను. గ్రీకు భాషను, లిపిని నేర్చుకుని గ్రీకు మూలగ్రంథాలు చదవడం సాధన చేశాను. క్రీస్తుకు పూర్వం వెరిప్లస్, ప్లూటర్క్, మెగస్తనీస్ వంటి గ్రీకు యాత్రికులు మన దేశాన్ని, సంస్కృతిని వర్ణిస్తూ కొన్ని గ్రంథాలు వ్రాశారు. అవి గ్రీకుభాష, ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలలో ఎక్కడ వున్నా నాకు తెలియజేయండి. వాటిని గురించి ఎక్కడైనా వ్యాసాలు వగైరాలు వుంటే నాకు తప్పక తెలియజేయండి. ఆంధ్రప్రదేశ్ కానీ, ఇతర రాష్ట్రాలలో గాని గ్రీకు, లాటిన్ భాషా పండితుల వివరాలు తెలియజేస్తే, వారితో చర్చలు జరుపుతాను. చిరునామా ఉంటే, వ్యక్తిగతంగా కలుస్తాను. అత్యంత ప్రతిష్ఠాకరమైన ఈ పరిశోధన మొట్టమొదటిసారిగా ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి తెలుగులో జరగడం చాలా ప్రముఖమైన విషయం. తెలుగువారి కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపజేసే ఈ పరిశోధనకు పండితులనుండి, గ్రంథాలయాల అధిపతులనుండి సహకారం కోరుతున్నాను.

- Dr. Mudigonda Sivaprasad, 2-2-647/B, Central Excise Colony,
Hyderabad - 500 013, Phone: +91 (40) 761-4668,
Email: sivamudigonda@rediffmail.com,

"దివాకర్ల వేంకటావధాని స్మారక పురస్కారం 2001వ సంవత్సరంలో ప్రముఖ విద్యావేత్త, 'చారిత్రక నవలా చక్రవర్తి' ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్‌గారికి హైదరాబాదులో జూన్ నెలలో, దివాకర్లవారి 90వ జయంతి సందర్భంగా అందజేశారు. కిన్నెర సంస్థ 24 వసంతాలు గడుపుకొన్నది."

మద్దాళి రఘురామ్, ప్రధాన కార్యదర్శి, కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్. హైదరాబాదు

శ్రీ శివప్రసాద్‌గారు హైదరాబాదు లేఖద్వారా తెలుగు జ్యోతి పాఠకులకు చిరపరిచితులు. తె.క.స, తెలుగు జ్యోతుల ఆచార్యులకు అభినందనలు తెలుపుతున్నది.

*Dr. Uma Eyyunni's* "**Tuhina Kanaalu**"

*Launched at Ravindra Bharati, Hyderabad*

*by poet laureate*

*Dr. C. Narayana Reddy*




Venu Ravaalu
Smt. Vedavathi Prabhakar Rao

Harivillu
Smt. S. Janaki
B.V. Balasai

Pranava Nadaalu
Sri. G.V. Prabhakar

**Selected songs are available in 3 audio tapes/CD's**

*http://www.pranavamusic.com*

*Contact: (904) 940-0706 / e-mail: eyyunni@yahoo.com*

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

**DR. RAVI CHENNAPRAGADA**
**&**
**DR. SUJATHA SHANKAR**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# ముక్కుపుడక ముచ్చటైనచరిత్ర

ఎరువులోలాకు కులికెను....కులికెను....
ముక్కుపుల్లాకు మెరిసెను....మెరిసెను....
అమ్మమ్మో అందాలే ఏనుగెక్కి పోతుంటే....
కళ్ళతో కొంటెగా సైగ లేవో చేస్తుంటే....
రాజస్థానీ కన్నెపిల్ల వయసుకు వన్నెలు తెచ్చిన వేళ...

పాట వింటుంటే, 'ప్రేమలేఖ' సినిమా గుర్తొస్తుంది కదూ. పాటకు సంబంధించిన దృశ్యం కూడా కళ్ళముందు మెదుల్తుంది కదూ. ఈ పాట సమయంలో ప్రత్యేకంగా కనిపించే అమ్మాయి 'రాజస్థానీ' అని పాట వినకపోయినా వేషధారణని బట్టి చెప్పవచ్చు.

రాజపుత్రికలను తలపించే వేషధారణలో రాజస్థానీ స్త్రీలు ముచ్చటగా కనిపిస్తుంటారు. వేషధారణలోనే కాదు, ముక్కుపుడక ధరించడంలో కూడా రాజస్థానీ స్త్రీలదే ప్రత్యేకత. ప్రస్తుతం ముక్కుపుడక గురించి అందరికీ తెల్సినా ఆ ముక్కుపుడకకు జన్మస్థలం మాత్రం రాజస్థాన్.

ముక్కుపుడక ధరించే ఆచారం పూర్వం ఒక్క మన భారతదేశంలోనే కొనసాగింది. ఈ ఆచారానికి ఆధారమైన రాజస్థాన్ ముక్కుపుడకకు తల్లిలాంటిది. ప్రస్తుతం మన దేశంతో పాటుగా కొన్ని సరిహద్దు దేశాలు ముక్కుపుడక ధరించడంతో అనుసరణ మాత్రమే వుంది.

ఫ్యాషన్ పేరుతో నేడు చాలామంది స్త్రీలు ముక్కుపుడక ధరించడంలేదు. రంధ్రాలు వుంటే సర్జరీతో కవర్ చేసుకుంటున్నారు. ఒకప్పుడు ఆడపిల్ల ముక్కుపుడక ధరించాలనేదే ఖచ్చితమైన ఆచారం. కాలగమనంలో ఈ ఆచారం కల్పిపోయినందున ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు ముక్కుకి రంధ్రం చేయించుకోవడమే లేదు. ఎవ్వరైనా ముక్కుపుడక ధరించాలని కోరిక పుడితే రెడీమేడ్ ముక్కుపుడకల్ని అతికించుకుంటున్నారు. అయితే ఒక అంచనా ప్రకారం ప్రతి వంద మంది భారతీయ స్త్రీలలో డెబ్బై మందికి ముక్కుపుడకలు ఉండగా ముప్పై మందికి మాత్రమే ముక్కుపుడకలు లేవు.

రాజస్థాన్ చారిత్రక కథల ప్రకారం ముక్కుపుడక రాజస్థాన్‌లో ఆవిర్భవించిందని తెలుస్తున్నప్పటికీ, చరిత్రలో మిళితమైన మరికొన్ని కథల ప్రకారం ముక్కుపుడక హిమాలయ ప్రాంతాల్లో నివసించే కొండతెగల నుండి వెలుగులోకి వచ్చిందని తెలుస్తుంది.

రాజస్థాన్‌కి చెందిన కథల ప్రకారం అందమైన అలంకరణతో భాసిల్లే రాజస్థానీ యువతులను పూర్వం ఒక దేవకన్య దృష్టి ఆకర్షించింది. ముఖ్యంగా ఆ దేవకన్యకు రాజస్థానీ యువతులు ధరించిన 'ముక్కుపుడక(ముక్కుపోగు) అమితంగా నచ్చింది. నచ్చడమంటే కేవలం చూసి లేదా అలాంటివే ధరించి ముచ్చటపడటం వరకే కాదు. శాశ్వతంగా ముక్కుపోగుని అంటి పెట్టుకొని వుండాలనే ప్రగాఢమైన కోరిక ఉదయించింది. అందుకే వెంటనే సూక్ష్మరూపం ధరించి రాజకోటలోకి ప్రవేశించింది. అందార రాకుమారి ముక్కుపోగును ఊయలగా ఎంచుకుని కూర్చుని తనకోరికను తీర్చుకుంది. దేవకన్య కదిలినప్పుడల్లా ముక్కుపోగు అటూఇటూ కదులుతుండేదట. దేవకన్య అదృశ్యంగా ముక్కుపోగుపై విడిది చేసింది. కాబట్టి, రాకుమారి ముక్కుపోగు ఎందుకు కదిలేదో చాలాకాలం వరకు ఎవరికీ అర్థంకాలేదు. ఆ తర్వాత కొంతకాలానికి దేవకన్య రాకుమారికి కలలో కనిపించి అసలు విషయాన్ని చెప్పడంతో కథ బట్టబయలైపోయింది.

ఇవికాక మరోకథ గూడా రాజస్థాన్లో ప్రచారంలో వుంది. ఈ రెండవ కథ ప్రకారం అందంగా అలంకరించుకుని ఆటలాడుతున్న రాజస్థానీ యువతులను ఒక దేవకన్య దృష్టి మిక్కిలి ఆకర్షించింది. దేవకన్య ఆ యువతులను ఊయలలో ఊగేటప్పుడు చూసింది కాబట్టి తానూ అలా ఊయలలో ఊగాలనుకుంది. దేవకన్య సూక్ష్మరూపం కలది. కాబట్టి తన ఎత్తుకి తగిన ఊయలకోసం అన్వేషణ ప్రారంభించింది. ఈ అన్వేషణ ఫలితంగా ఒక రాజకుమారి కనిపించింది ముఖ్యంగా రాజకుమారి ధరించిన ధగధగ మెరిసే ముక్కుపోగు దేవకన్యకు నచ్చింది. వెంటనే ఇక రాజకుమారి ముక్కుపోగును ఊయలగా ఎంచి అందులో కూర్చుంది. ఇలా దేవకన్య ముక్కుపోగుపై కూర్చోవడం వల్ల రాజకుమారికి బరువుగా తోచడం మాటేమిటో గాని అన్నివిధాలా అదృష్టం కల్సొచ్చిందిట. అదీగాను ముక్కుపోగు దేవకన్య కారణంగా అటూఇటూ కదలడం అనేది ఒక ప్రత్యేక ఆకర్షణగా కనబడిందట. దీంతో రాజకుమారి ముక్కుపోగు పుణ్యమా అని స్త్రీలందరూ ముక్కుపోగుల్ని రాజకుమారి దగ్గర్నుంచి భారతదేశమంతటా విస్తరించి ఎల్లల్ని గూడా దాటింది. ఈ రెండు కథలూ అతిశయోక్తిగా కనిపిస్తున్నప్పటికీ రాజస్థాన్ చారిత్రక గాథలు మాత్రం వాస్తవమన్నట్టుగానే చిత్రీకరించబడ్డాయి.

ముక్కుపుడకను కొద్ది మార్పులతో 'బులాకీ'గా పిలుస్తుంటారు కొన్ని ప్రాంతాల్లో. బులాకీ అంటే ముక్కుపోగును ముక్కు రెండు రంధ్రాలకు మధ్య వుండే దిమ్మె ప్రాంతానికి ధరించడం. ఈ బులాకీ వనితలు ఎక్కువగా నేపాల్ ప్రాంతంలో కనిపిస్తుంటారు. మన దేశంలో కూడా అక్కడక్కడా ఈ బులాకీ స్త్రీలు దర్శనమిస్తుంటారు. అయినప్పటికీ చాలా తక్కువే.

ముస్లిం సంప్రదాయం ప్రకారం పెళ్ళి తర్వాతే ముక్కుపుడక ధరించాలి. రాజస్థాన్ ఆచార వ్యవహారాల ప్రకారం పెళ్ళయిన స్త్రీ ముక్కుపోగు ధరించాలి. బంజారా స్త్రీలు ముక్కుపోగుని చిన్నతనం నుండే ధరిస్తుంటారు. ముక్కుపోగు వాళ్ళ సంప్రదాయ చిహ్నం. ఈ ముక్కుపోగుని బంజారా స్త్రీలు ధరించడం ఒక ఎత్తయితే, ముక్కుపోగు నుండి ఒక గొలుసు వ్రేలాడదీయబడి చెవి సమీపపు వెంట్రుకల వరకు ఈ గొలుసు సాగి వుండటం మరోఎత్తు. అయితే ఇటీవల ఈ తరం గిరిజనులు మారిన కాలానికి అనుగుణంగా గొలుసుతో కూడిన ముక్కుపోగుని ధరించడం మానుకుంటున్నారు.

జొన్నగింజ, నెలవంక, చింతాకు, నెమలిపింఛం, మల్లెమొగ్గ, హంసరేఖ, కుసుమరేఖ, కిరీటి, ఏడు దొంతులు ( దీనిని సప్త సముద్రాలు కూడా పిలుస్తుంటారు), సంపంగి, అనార్కలి (అనగా దానిమ్మ మొగ్గ), సర్పవిలాసం అంటూ వివిధ రకాల ముక్కుపుల్లలు మగువల్ని అలరిస్తుండగా ఒరిస్సా రాష్ట్రంలో ఎక్కువగా 'నెమలిపింఛం' ముక్కుపుడకల్ని ధరిస్తున్నారు. ఈ నెమలిపింఛాన్ని వాళ్ళు 'మయూర్ పంఖి'గా పిలుస్తుంటారు.

ముక్కుపుడక కులాచారాన్ని కూడా నిర్ణయిస్తుందనడానికి ఒక నిదర్శనముంది. భారతదేశం కులమతాలకు పుట్టినిల్లు. ఇక్కడ హిందూత్వం (హైందవం) మతం కాదు మానవ ధర్మం అని చెబుతున్నప్పటికీ మతంగానే పరిగణింపబడుతోంది. ఈ హిందూ మతానికి చెందిన 'యాదవ తెగ' సుప్రసిద్ధమైనది. ఎందుకంటే కృష్ణుడు పెరిగింది యాదవుల ఇంట్లోనే మరి.

ఇక్కడ చిత్రమేమిటంటే కృష్ణుడిని పెంచిన యశోధ ముక్కుపుడకతో కనిపిస్తుంది. ఇది ఏదైనప్పటికీ ఎర్రగొల్లలు ముక్కుపుడక ధరించక పోవడానికి కారణం ఓ కథ ప్రచారంలో వుంది కథా ప్రకారం పూర్వం ఒక ఎర్రగొల్లలకు చెందిన ఒక స్త్రీ తన ఇంట్లో మజ్జిగని కవ్వంతో చిలుకుతుండగా, పొరపాటున ఆమె ముక్కుపుడక జారి మజ్జిగ పాత్రలో పడింది. వెంటనే ఆమె మజ్జిగ పాత్రలో ముక్కుపుడకని వెదికినా ముక్కుపుడక దొరకలేదు. కాబట్టి ఆ రోజు నుంచి ఎర్రగొల్లలు ముక్కుపుడకని ధరించడం మానుకున్నారు. ఈ కథ యశోదకు తర్వాత జరిగింది కాబట్టి యశోద ముక్కుపుడకతో కన్పిస్తుందని వీళ్ళు అంటారు.

ముఖ్యంగా ముక్కుపుడక మజ్జిగలో పడి దొరకనంత మాత్రాన ఎందుకు ధరించుకుండా మానుకోవాలనేది ఇక్కడ ఉదయించే ప్రశ్న. ఇందుకు ఎర్రగొల్లల సమాధానం ఏంటంటే...కృష్ణుడు వెన్నదొంగ. మజ్జిగ చిలికితేనే వెన్న వస్తుంది. అలాంటి మజ్జిగలో ముక్కుపుడక పడి దొరక్కపోవడంమంటే కృష్ణుడు దాన్ని మాయం చేసివుంటాడని!

ఏదైనప్పటికీ ముక్కుపుడక మగువ అందాన్ని రెట్టింపు చేస్తుంది. హిందీ నటుడు సునీల్‌శెట్టి తన భార్యామణిని ముక్కుపుడక చూసే ముచ్చటపడి పెళ్ళి చేసుకున్నాడు మరి!

— తంగెళ్ళ శ్రీదేవిరెడ్డి

(ఆంధ్రజ్యోతి [illegible])

# మెఱుపులు : "సారస్వత సంచలనం"

- వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

నేనీమధ్య ఇండియానుండి తిరిగివచ్చేటప్పుడు (మార్చి, 2001) వీడ్కోలుగా కలిసికొన్నప్పుడు ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం గారు, శ్రీ వంశీ రామరాజుగారు అన్నారు, "మీరు వచ్చినప్పుడల్లా క్రొత్తగా "సారస్వత సంచలనం" కలిగిస్తారండీ" అని. నాలుగైదేండ్లుగా నా తెలుగునేల కార్యక్రమాలు- వేమూరి చంద్రావతి రామనాధం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో- గమనించిన యీ తద్యాస్యుల మాటలివి. ఇవి నాకు అభినందనగా కన్న, అందులో ఇమిడియున్న అంతరార్థం విపులికరించుట సార్థకమన్న అభిప్రాయంతో ఈ వ్యాసం మొదలుపెట్టుతున్నాను.

"సంచలనం" లోని మూల-అంశాలు రెండు మనవిచేస్తాను. ఒకటి, ఉదాత్తమైన విషయాలను చేబట్టటం; రెండు, సాధారణంగా ఇతరంగా జరుగని విధంగా సదస్సులను జరిపించటం. ఇవి నిరంతరం జరుగుతున్న సన్మానసభలకు, ఆవిష్కరణ-ఉత్సవాలకు భిన్నంగా ఉంటాయి.

ఈ యేటి సంచలనాత్మకమైన "సారస్వత సప్తాహం" ఉదాహరణంగా తీసుకుంటాను. వెనుకటివలె ఏ ఒకటి రెండురోజులో కాకుండా "సప్తాహం" గా కార్యక్రమం ఉద్దేశించటమే ఒక గమనీయాంశం. "అన్ని" రోజులన్నది కాదు ప్రధానవిషయం. ఏయేవిధంగా ఆ ఏడు సభలు జరిగినవి, అన్నది ముఖ్యం. వీటి ఏర్పాటులో దాగియున్న సంగతులు కొన్ని పరిశీలించటం ఫలవంతం.

ఈ సభలలో చర్చలకు, ఉపన్యాసాలకు ఎంపిక చేయబడిన విషయాలు ఉదాత్తమైనవి. సాధారణంగా "మంది"కి తటాలున ఇంపుగా ఉండేవే కాక, లోతుగా తెలిసికోదలచిన వారి మనస్సులకు తవిలేవిధంగా ఉంటాయి. ఇలాంటివి తెలిసికొనే ఆతురత, కుతూహలం తెలుగునేలపై క్రమంగా క్షీణిస్తున్నది.

ఒక ఉపన్యాసం "నిఘంటువు" మీద. ఇది తెలుగువారిలో ఎందఱకు దినచర్యలో ప్రస్తుతంగా తోస్తుంది, ఆంగ్ల నిఘంటువుతో పోలిస్తే? అయితే ఈ భాషణయొక్క ఉదాత్తత ఎక్కడ ఉన్నది అంటే, నిఘంటువుయొక్క ఆంతర్యం తెలియపఱచటంలో. "నిఘంటు" శిఖామణి అనదగిన ఆచార్య రవ్వా శ్రీ హరిగారు ఇది చక్కగా వెలిబుచ్చారు. సూక్ష్మంగా: నిఘంటువు ఒక పదానికి గల అర్థం తెలియపఱచటమేగాదు; ఉన్న అన్ని అర్థాలు తెలియపఱుస్తుంది-పూర్వగ్రంథాల ఆధారంగా, ప్రజలవాక్కు ఆధారంగా. వ్యవహారంలో ఉన్న కొన్ని పదాలు నిఘంటువులో చేరినాయో లేదో తెలియపఱుస్తుంది. ఒక శబ్దం నామవాచకమో, విశేషణమో....తెలియచేస్తుంది. ముఖ్యంగా "వదలు" "వదులు" "అర్దము" "అర్థము" మొదలయిన పదద్వయాలకు గల అర్థవ్యత్యాసం తెలియచేస్తుంది. అనగా గుణింతానికి, అక్షరాలకు గల ప్రాధాన్యం, శబ్దానికి గల అర్థవైవిధ్యం తెలియజేస్తుంది. తప్పులేకుండా వాక్యం నిర్మించవలెనంటే, విశేష్య, విశేషణ, క్రియ....మొదలయిన రూపాలు తెలియచేస్తుంది. ఇవి నేడు ఎంత విస్మృత-అంశాలో, ఈ ఉపన్యాస-ఉద్దేశ్యం అంత ఉదాత్తం అన్నమాట.

మఱొకటి "రామాయణం" మీద. అంటే కథమీద కాదు, రాముడు దేవుడని కాదు. "దాక్షిణాత్య పాఠ్యాలలో గల తారతమ్యాలు" అన్న పరిశోధనయోగ్యమైన ప్రత్యేక అంశంమీద ఉపన్యాసం రామాయణ సారస్వతం మీద పండితపుంగవుడయిన ఆచార్య పుల్లెల శ్రీ రామచంద్రుడు గారు ఇచ్చారు. వీరు వాల్మీకి రామాయణానికి పది సంపుటాలు-ఒక్కొకటి సుమారు వెయ్యి పేజీలుగా-వ్యాఖ్య వ్రాసినారు! ఒకటి రెండు విశిష్ట విషయాలు గమనించుదాం. ఒకే "రామాయణం"లో క్రమంగా భేదాలెలావచ్చినాయి? విని వ్రాసుకోటంలో, వ్రాసిన ప్రతినుండి తిరిగి వ్రాసుకోవటంలో- ఇవి సాధారణకారణాలు. ముఖ్యమైన ఇతర కారణాలలో సర్వవిదితం కానిదొకటుంది. శ్రీ రాముడు "దేవుడు" అని నిరూపించే ఉద్దేశ్యంతో- అజ్ఞాతంగానైనాసరే- కొందఱు పాఠం తదనుగుణంగా మార్చారు. అలాగే, ఎదురుప్రక్కగా, రాముడు కేవలం మానవుడే అన్న సందేశం పునరుక్తి చేయటానికి పాఠ్యం ఆరకంగా మార్చుతూవచ్చారు మఱి కొందఱు. చూశారా, ఉద్ఘాటించదలచిన దానికి సమానాంతరంగా పాఠం మారుతూ వచ్చింది! మొత్తంమీద ఉపన్యాసంయొక్క కేంద్రం అత్యున్నతము, అసాధారణము అయినది.

ఇక మఱొక ఉన్నతశ్రేణి- ఉపన్యాసం కాళిదాసునుగూర్చి. కాళిదాసు గొప్పవాడని కొట్టినగుఱ్ఱాన్నే కొట్టటం కాదు. వాని గొప్పతనంలోని ఒక ప్రత్యేక-అంతర్గత-అంశం గుఱించి. ఆయన వాడిన శబ్ద ఔచితిని గుఱించి. కాళిదాసు పెద్ద సమాసాలు వాడలేదు; కాని ప్రతిపదం సందర్భానికి అనుగుణంగా ఉంటుంది. ఆయన రఘువంశం మొదలపెడుతూ "పార్వతీ పరమేశ్వరం" అన్న ప్రార్థన శ్లోకంలోనే తొలిశబ్దబంధం "వాగర్థం" అని: వాక్కు- అర్థం: రెంటిసంగతి పార్వతీపరమేశ్వరుల దాంపత్యంలో ఉపమగా ఉంది! ఇలాటి ఎన్నో హృదయంగమమైన విషయాలు ఆచార్య మేడిచర్ల గోపాలకృష్ణమూర్తి శాస్త్రిగారు వెలిబుచ్చారు. మరొక సాధారణ విదితంకాని విషయం పైకి వచ్చింది. రఘువంశం, కాళిదాసు వంటి రచనలలో ఒక కథ ఉన్నది. అక్కడక్కడ ఎంతగా మార్చినా, "కథ" కథయే. ఆగడి దాట వీలులేదు, వర్ణనలు చయటంలో. "మేఘసందేశం" అన్న స్వతంత్ర-కల్పిత రచనలో కాళిదాసు తన యిష్టం వచ్చినంత ప్రతిభావంతంగా కొండలు, నదులు, మేఘాలు, చెట్లు, ఎన్నో వర్ణించే అవకాశం సంపాదించుకొన్నాడు, అతి ఫలవంతంగా నిర్వహించాడు.

పైన పేర్కొన్న ఉపన్యాసాలలో ఒక ముఖ్యవిషయం బైటపడింది. సంస్కృతశబ్దాలకు- సాధారణంగా అన్నిటికి- వ్యుత్పత్తి అర్థాలు ఉంటాయి. "స్త్రీ" కి ఎన్ని పర్యాయపదాలు ఉన్నా- వనిత, వామ, భామ- ప్రతి పదానికి

ప్రత్యేకమైన అంతరార్థం ఉంది. సందర్భాన్ని బట్టి "ఆ" పదం వాడటం ప్రతిభావంతుడైన కవి చేస్తాడు. అయితే యీ అర్థప్రత్యేకతలను తెలిసికొనే తెలివి చదువరికి ఉండాలి. ఇవి తెలియపఱచే నిఘంటువులు వస్తే బాగుండును.

ఇక "సారస్వత సమీక్ష" కు గల ప్రధానవిశేషాలను వెలిబుచ్చారు విమర్శపార్యక్షుడు అనదగిన ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యంగారు. ఈ రోజులలో థీసిస్ కూడ విమర్శ వింత అనుత్తమశ్రేణిలో కొనసాగుతున్నదో మనకు తేటతెల్లమవుతుంది. విమర్శ అనగా "పొగడ్త" కాదు, "తెగడ్త" కాదు. చదువరి మనఃపథం వికసించి విపులమయ్యేవిధంగా విమర్శిత రచనను పరిశీవించాలి. కేవలం పురాతనకోణాలనుంచియే కాకుండా, వానిలో అంతర్లీనమైన మనం ఆధునికమనుకునే కొలమానంనుండి కూడ, అనగా రెంటిని మేళవించి అటు "వారికి, ఇటు "వీరికి" ఒప్పిదముకూర్చే విలోకనశక్తి వారెంతగానో ప్రదర్శించారు. నా "స్వాతంత్ర్యసిద్ధి" మీద వచ్చిన విమర్శసంకలనానికి సంకలనాలోకం వ్రాస్తూ వారు విమర్శప్రతిభను పైకెత్తిచూపారు.

మనభాషకు సంస్కృతానికి అవినాభావసంబంధం ఉందిగదా. ఉంది ఉంది అని వక్కాణించటం, "ఎందుకా" అని విచారపడటం అటుంచి - ఆ ఉపశీర్షికల్కింద (1) శబ్దం: ఎన్నో సంస్కృతశబ్దాలు మనలో చాలమందికి తెలియకుండానే తెలుగులో చెలామణీలో ఉన్నాయి: ఉ. దేవుడు, పూజ, నాటకం, భోజనం, సూర్యుడు, నక్షత్రం, రాజు, మంత్రి, భార్య, భర్త, నది, పుస్తకం, పద్యం, కవి, (2) సమాసాలు: సంస్కృతశబ్దాల సంకలనాలు: ఉ. "అంబరచుంబి...జాలమున్" అన్న అతిదీర్ఘశబ్దతోరణం (మనుచరిత్రలోనిది) ఇలాంటివి- ఇంతకన్న చాల చిన్నచిన్నవిగానైనా నేటికీ మన కవులు వాడుతున్నారుగదా, వచనకవిత్వంలో కూడ! (4) కొన్ని ఛందస్సులు సంస్కృతంనుండి వచ్చినాయి- ఉ. శార్దూలం, మత్తేభం. అయితే అతిమధురమైన మన దేశీచ్ఛందస్సులెన్నో ఉన్నాయి: గీతం, ఆటవెలది, సీసం మొ.వి. (4) కవిసమయాలు: ఉ. జలజాక్షి; కవి వృషభుడు, సింహమధ్యం. (5) ఇతివృత్తం: చాల తెలుగు కావ్యాలు అనువాదాలు; అది అలావుంచి, చాలవఱకు ఇతివృత్తం సంస్కృతవాఙ్మయం, లేక పురాణాలలోనుంచి తీసికొన్నవి. భగవంతుని గుఱించిన గ్రంథాలలో ఈ సంస్కృతమూలప్రభావం మఱింతగా ఉంటుంది. ఈ అయిదు అంశాలను విపులీకరించి ఒక వ్యాసం వ్రాయవచ్చును, గాని యిక్కడ నా ఉద్దేశ్యం ఏమంటే, సంస్కృత-ఆంధ్ర భాషలకు గల సంబంధాలను శాస్త్రీ యంగా, మౌలికంగా పరిశీలించటం ప్రధానమని మనవిచేయటం. ఇలాంటి ప్రశస్తమైన విశ్లేషణకు సాధనంగా ఆచార్య ఏలూరిపాటి వేంకటరామయ్యగారి ఉపన్యాసం ఏర్పాటుచేశాం.

క్రమంగా చారిత్రక-ఉద్యమాలెన్నో కవితాస్వరూపం దాల్చినాయి. ఈ రకమైన కావ్యాలు ఎంతవఱకు కవితాగుణం కల్గిఉన్నాయో, వాటి సూక్ష్మవిశ్లేషణ శ్రీ మతి తెన్నేటి సుధాదేవిగారు చేశారు.

కేవలం సారస్వతపరిధియే కాక, కొంచెం బైటకు కూడ మా "సంచలనం" ప్రయాణంచేసింది. ఈ సప్తాహంలో ఒకరోజున వేదవ్యాఖ్యానం (డాక్టరు నైషధం ప్రభాకరరావు) చేశారు. పిదప "జ్ఞానము-విజ్ఞానము" అన్న అఖండశీర్షిక క్రింద శ్రీ సి.ఆర్. విశ్వనాథం హిందూ ఆధ్యాత్మిక విశ్లేషణలోగల మౌలిక విషయాలకు, సైన్సు క్రమంగా బలపరుస్తున్న సైద్ధాంతిక విషయాలకు, వంతెనకట్టారు. "అద్వైతం" అన్నది రెండుకోణాలనుండి ఎలా స్వయంవిదితమో ఆయన తెలియచేశారు. ఇది ప్రతిఒక్కరికి సులభగ్రాహ్యం, సమానకుతూహలకారకం కాకపోయినా, ఆయన వ్యాసం సైద్ధాంతికంగా ఉదాత్తమయినది.

మా కార్యక్రమం ఈ విధంగా జరిగింది. ఇలాంటిది ఇంత గాఢమైన కేంద్రీకరణతో ఇంత విస్తృతంగా సాధారణంగా జరుగుతూ ఉండదన్న కారణంగా ఇది ఒక "సంచలనం" గా పేర్కొనబడింది. ఇందులో స్పృశింపబడినవన్నీ ఒకరకమైన విషయాలు. విధానం విశ్లేషణాత్మకం. మూలోద్దేశ్యం "ఇది మంచి" "లేక కాదు" అని గుణనిర్ణయం చేయటం కాదు, ఇదిఏమి, ఏల అన్వేషణ ప్రక్రియయే ప్రధానం. ఇది యితర-సాధారణ కార్యక్రమాలతో పోలిస్తే తేటతెల్లమవుతుంది.

ఈ సంచలనాత్మకసప్తాహంలో నేనొక మనోవేదనను వెలిబుచ్చాను. కవులు-తమ హృదయం కదిపింది అని ఆ విధంగా వ్రాస్తూనే ఉంటారు, శబ్దసాంద్రత ఎలాఉన్నా. కాని పాండిత్యం అన్నది క్రమంగా సంఖ్యాపరంగా నీరసిస్తోంది అని నా ఆవేదన. నా చిన్నప్పుడు పెద్దపులులలాంటి పండితులెందఱో ఉండేవారు- ఉ. వజ్ఝల చిన సీతారామశాస్త్రి, మల్లాది సూర్యనారాయణ, సోమశేఖరశాస్త్రి, గంటి జోగి సోమయాజులు, దువ్వూరి వేంకటరమణశాస్త్రి, శ్రీ పాద కృష్ణమూర్తి, కాశీ కృష్ణమాచార్యులు, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, పుట్టపర్తి నారాయణాచార్యులు, దివాకర్ల వేంకటావధాని- ఇంకాముందు, చిన్నయసూరి, వేదం వేంకటరాయశాస్త్రి, గిడుగు రామమూర్తి, మొదలయినవారు- మన నిఘంటువులు వ్రాసినవారు- ఎందఱో ఉండేవారు. ఇది పూర్తి పట్టిక కాదు., క్షమించండి, ఉదాహరణప్రాయమయినదే. క్రమంగా ఈ తెగ సన్నగిల్లిపోతోంది. (అంత పేరు పొందకపోయినా పాండిత్యంలో తగ్గని మేడిచర్ల గోపాలకృష్ణమూర్తి శాస్త్రి వంటి వారు కూడ కొందఱింకా ఉన్నారు.) ఇలాంటి పండితప్రముఖుల తరం కాలక్రమంలో నెనుకటిదవుతున్నది. దానిని పునరుద్ధరించగల దీటైన తరం వస్తున్నదా అని నా ఆరాటం. మన యూనివర్సిటీలలో ప్రస్తుత పరిస్థితులలో సాధ్యమవుతుందా అన్నది తీవ్రమైన ప్రశ్న. అది "ఎందుకులే" అన్న వారితో నాకు తగవులేదు. అది కావాలి అనుకున్నవారికి నా విన్నపం: అలాంటి ఉదాత్తమైన, నిశ్చలమైన పాండిత్యం గల వారిని తయారుచేసే విద్యావిధానం, సాంఘికవ్యవస్థ కావాలి. వీరికి, కవిత్వంలో అత్యాధునికతకు, వైరమేమీ లేదు, అని గమనించండి. కవిత్వం కవిత్వమే; పాండిత్యం పాండిత్యమే. అది ఎత్తెఱుంగని తరంగం; ఇది లోతెఱుంగని సముద్రం. అది పైకి ఉబికే చలము; ఇది నిలిచిన నిండుకొలను. అది జలపాతం; ఇది జలధి. అది హృదయానికి సంచలనం కలిగిస్తుంది; ఇది సారస్వతానికి అంచులు దిద్దుతుంది. ఇది కొంతగానైనా నినదించటం మా "సంచలనం" లోని మూల-ఉద్దేశ్యం.

ఈ సంచలన జ్యోతిజ్వలనం జ్ఞానపీఠ పురస్కారగ్రహీత ఆచార్య సి.నారాయణరెడ్డి గారి ప్రారంభోపన్యాసంతో మొదలయినది. ............ ✪

''ఎలా చదవాలో తెలియాలేగాని ప్రతిమనిషి ఒక మహాగ్రంథమే''

– విలియం ఎలెరి చానింగ్

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# స్ప్రింగ్ వచ్చేసింది

- చల్లా సత్యవతి, **Matawan, NJ**

"ఈరోజున స్ప్రింగ్ వచ్చేసింది అమ్మమ్మా" అంటూ మా ఎనిమిదేళ్ళ మనుమరాలు గీత నా చేతులు పట్టుకుని ఊపేస్తూంటే నేను తెల్లబోయి చూస్తూంటే కేలండరు తెచ్చి చూపించింది. మార్చి 20వ తేదీన "స్ప్రింగ్ బిగిన్స్" అని చదివాను. "అయితే అంత ఆనందం ఎందుకే" అన్నాను. "వింటర్‌కోటు, షూస్ వేయనక్కరలేదు కదా. చక్కగా షార్ట్సు వేసుకుని ఫ్రెండ్స్‌తో ఆడుకోవచ్చును" అంటూ వచ్చీరాని తెలుగులో గీత జవాబిచ్చి, మళ్ళీ పరుగుతీసింది. గీత చెప్పింది నిజమే. స్ప్రింగ్‌లో అందాలు, ఆనందాలు చాలానే ఉంటాయి అనుకుని ఆలోచనలోపడ్డాను.

ఈ వసంతఋతువు రాగానే మొట్టమొదటగా మనమి పలకరించేవి "డాఫడిల్" పుష్పాలు. అప్పటిదాకా నేలతల్లి ఒడిలో నిద్రిస్తున్న బల్బులన్నిటినుండి బుల్లిబుల్లి మొగ్గలు తొంగిచూసి నవ్వుతాయి. కొద్ది రోజుల్లోనే ఎరుపు, పసుపు, నారింజ, తెలుపురంగుల పూలతో తోటంతా అలంకరిస్తాయి. వాటిని చూడగానే చిన్నప్పుడు పదవతరగతిలో చదువుతున్న "ది డాఫడిల్స్" అనే వర్డ్సువర్త్ మహాకవి పద్యం గుర్తుకువస్తుంది. చక్కటి ప్రకృతి వర్ణనతో గల ఆ పద్యం మరచిపోలేము.

నెలలతరబడి మ్రోడుబారిన చెట్ల చివర్న లేతాకుపచ్చ, లేతపసుపు, పింక్ కలర్సుతో చిన్నచిన్న చిగుళ్ళు మెరుస్తాయి. రోడ్ల ప్రక్కన, ఇళ్ళముందు ఠీవిగా నిలబడిన రకరకాల చెట్లు ఆకు కనబడకుండా పూలతోనిండి అందాలు చిలికిస్తాయి. ప్రతియింటిముందు ఆజేలియా పొదలు విరగబూస్తాయి. ఎంత ఆకర్షణవున్నా ఇక్కడి పూలన్నీ వాసనలేనివే! "మేగ్నోలియా" అనే సంపంగి జాతి పుష్పంమాత్రం అందంతో పాటు సువాసన కలిగివుంటుంది. ఈ చెట్లను పార్కులలోను, ఇళ్ళముంగిట చాల మక్కువతో పెంచుకుంటారు.

వాషింగ్‌టన్ డి.సి. లోని "జెఫర్‌సన్ మెమోరియల్" బిల్డింగ్ చుట్టూ వలయాకారంలో పెంచబడిన చెర్రీవృక్షాలు చూడదగినవి. ఇవన్నీ జపానువారి కానుకలట! ఈ చెర్రీచెట్లన్నీ మంచు ముద్దలవంటి తెల్లని పూలగుత్తులతో కనులపండుగ చేస్తాయి. కాని అతి సుమారమైన ఈ కుసుమాల సౌందర్యం వారం పదిరోజులు మాత్రమేవుంటుంది. చాలామంది ఉదయాన్నే కుటుంబాలతో వచ్చి, సాయంత్రందాకా పూలఅందాలను ఆస్వాదిస్తూ ఆనందంగా గడుపుతారు.

స్వంత ఇళ్ళున్న వారికి ఈ సీజనులో చేయవల్సిన పనులు చాలానే ఉంటాయి. ఎండిపోయిన లాన్‌లను పునరుద్ధరించాలి. పెద్దచెట్లను శుభ్రంచేసి, సీజన్‌లో ఫ్లవర్స్ మడులలో వేయాలి. ఇంకా ఉత్సాహవంతులు- ఇండియన్లు, కిచెన్‌గార్డెన్‌లో మన ఇండియా కూరగాయలు- గోంగూరవంటివి కూడ పెంచుతున్నారు. తమ తోటలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకుంటారు.

స్ప్రింగ్‌సీజనులో నర్సరీలు చూడదగినవి. వరుసలలో పూలకుండీలలోను, వ్రేలాడదీయబడిన వాటిల్లోను ప్రత్యేకంగా అందమైన మొక్కలను అమరుస్తారు. పెద్ద తోటలకు శోభనిచ్చే, సిమెంటుతో చేసిన బొమ్మలు, ఫౌంటెన్లు అందరినీ ఆకర్షిస్తాయి. ఫిబ్రవరిలో జరుపుకునే "వేలంటైన్సు డే" నాడు ప్రియులు తమ ప్రియురాళ్ళకు గులాబీలందిచ్చి అభినందనలు చెప్పడం ఇక్కడి ఆచారం. మే, జూన్ నెలల్లో "మదర్స్ డే, ఫాదర్స్‌డే" సందర్భంగా పిల్లలు తల్లిదండ్రులకు బహుమతులతో పాటు పుష్పగుచ్ఛాలనిస్తారు. ఈదేశం వచ్చిన క్రొత్తలో ఎక్కడో దూరంగా వున్న మా అమ్మాయినుండి "ఫ్లవర్ బొకే" అందుకుని ఎంతో సంతోషించాను.

మనకు వసంతకాలంలో మొట్టమొదటి పండుగ "ఉగాది". తెలుగువారంతా కలిసి జరుపుకునే వేడుకలలో ఇక్కడే పుట్టి పెరిగిన మన చిన్నారులు పాడే తెలుగు పాటలు, పద్యాలు ఎంతో ముచ్చటగా ఉంటాయి. శ్రీరామనవమినాడు అన్ని దేవాలయాలలోను శాస్త్రోక్తంగా సీతారామకళ్యాణం జరిపించి విందులుకూడా చేస్తున్నారు. ప్రకృతి అందాలను, ఆనందాలను కూడా పంచిపెట్టే ఈ వసంతకాలం (స్ప్రింగ్ సీజన్) అందరికీ ఎంతో ప్రియమైనది.

......✪..

---

# సద్గుణ సదస్సు

అపర్ణ మునుకుట్ల గునుపూడి, **Palo Alto, CA**

**నిజాయితీ**

నిర్మలము నిశ్చలము
నిరుపమానమో నిజాయితీ నా మనసు
నిరంతరము నా జపము
నిత్యోల్లాసము నా తపము
నిజాయితీ నా లక్ష్యము
అదియే నా నిజతత్వము

**సహనము**

సహన సౌశీల్యం మమ చరితం
సంగీత స్వరలయ రసభరితం
కరుణామృతరసం మమ హృదయం
తవ దుఃఖవిమోచనం మమ కర్తవ్యం
దయాసాగరం మమ వాత్సల్యం
సహనం సహనం సదా సౌభాగ్యం

**ధర్మం**

ధర్మసంరక్షిణి ధాన్యసంవర్ధిని
ధర్మాధర్మ విచక్షణి అహం ధర్మిణి
కాలాతీత స్వరూపిణి కళ్యాణి
దీనజన సంరక్షణి
నిగమశాస్త్ర నివాసిని

**ధైర్యము**

ధైర్యము, ధైర్యము నా శృతి
వీరధీర సాహసము నా గతి
తెలివి తెగువ నా తలితండ్రులు
వీరోత్సాహములే నా అన్నలు
భయమును భీరువు నా శత్రువులు
జయమును సిద్ధి నాకనుంగు మిత్రులు

**దానము**

దానమే నా భాగ్యము
ఆశ్రితజన పాలనా కేళి
పుష్కలము పుణ్యప్రదము
పూర్వాకృతము పునరావృతము
ఫలాతీతము ప్రతిఫలరహితము
పావనకరము పరమానందము

**కృతజ్ఞత**

నేనే కృతజ్ఞతను
ధన్యనీ జన్మకి ధన్యనీ ధరణికి
ధన్య మా గురువులకు ధన్య నా తరణికి
ధన్యతలేని బ్రతుకంతా శూన్యం
ధన్యవాదాలు నా కృతజ్ఞతలు.

# కవిజీవితమే కావ్యంగా 'ఫిరదౌసి'

టి. శ్యామకృష్ణ, Warangal, AP.

సుప్రసిద్ధుడైన ఒక కవి వేరొక మహాకవి, అది కూడా అన్యభాషా కవిని గూర్చి కావ్య రచన చేయడం, తెలుగులోనే కాదు, బహుశః ఏ భాషలోనైనా అరుదైన విషయం. మధుర కవితాశైలి సంపన్నుడు, కవికోకిల గుఱ్ఱం జాషువా పారసిక భాషలో నిరుపమానుడుగా కీర్తింపబడే ఫిరదౌసి జీవిత విషాద కళను కావ్యంగా తెలుగులో వెలయించాడు.

జాషువా జన్మతః కవికోకిల, లలిత లలితములైన తెలుగు పలుకులతో కవితలల్లడం ఆయనసొమ్ము. ఆధునిక యుగంలో ఇంతటి మృదు మధురమైన శైలి మరే ఒకరిద్దరిలోను తప్ప కనిపించదు. వెయ్యికిపైగా సన్మానాలు, పరంపరలుగా బిరుదులు పొందిన పద్మభూషణుడు, కళా ప్రపూర్ణుడు, నవ యుగ కవిచక్రవర్తి జాషువా.

ఆయన ఎన్నోకావ్యాలు వ్రాసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశాడు. వాటిలో ముంతాజ్ మహలు, నేతాజీ, ఫిరదౌసి వంటివి చారిత్రక కావ్యాలు. వీనిలో ఫిరదౌసి కావ్యానికి అత్యంత జనాదరణ లభించింది. ఫిరదౌసి జీవితమే ఒక బలమైన కథావస్తువు. ఒక కవిగా స్పందించి జాషువా ఫిరదౌసి కావ్యాన్ని తాదాత్మ్యంగా రచించాడు. అందుకే అది జాషువా లేఖినిలో కమనీయ కవిత రూపం సంతరించుకున్న విషాదకావ్యం అయింది. ఫిరదౌసి తన కాలంలో పారసీక భాషా వాఙ్మయంలో సాటిలేని మహాకవి. పద్దెనిమిది సార్లు దండెత్తి భారతీయ సంపద దోచుకొని పోయిన గజనీ మహమ్మదు ఫిరదౌసిని ఆహ్వానించి నిండుకొలువులో తన విజయ పరంపరలకు శాశ్వతత్వం కల్పించవలసిందిగా కోరాడు. అందుకు ప్రతిగా పద్యమునకొక బంగారు నాణెం చొప్పున ఇచ్చి సన్మానం చేస్తానని వాగ్దానం చేస్తాడు.

ఆ సందర్భంలో గజనీ సుల్తాను ఫిరదౌసి కవితో కవుల ఔన్నత్యాన్ని పొగుడుతూ పలికిన పలుకులు అమూల్యమైనవి:

కవిని కన్నతల్లి గర్భంబు ధనంబు
కృతిని చెందువాడు మృతుడు గాడు
పెరుగు తోటకూర విఖ్యాత పురుషులు
కవిని వ్యర్థ జీవిగా దలంతు

గత చరిత్రను శాశ్వతంగా కన్నులముందుంచడానికి కవియే సమర్థుడని ఇంకా ఇలా వచిస్తాడు ఆ సుల్తాను:

క్షణము గడచిన దాని వెనక్కు మఱల్చ
సాధ్యమే మానవునికిలా చక్రమందు?
దాటిపోయిననాటి యుగములనాటి చరిత
మరల బుట్టింప కవియ సమర్థుడగును.

అలా కవిని పొగిడి, 'ఒక్కొక్క పద్దియంబున కొక్కొక్క బంగారు రూక ఒసగెదను కవీ' అంటాడు.

ముప్పయి ఏళ్ళ పరిశ్రమ అనంతరం ఫిరదౌసి కవి తన 'షానామా' కావ్యాన్ని పూర్తి చేసి రాజుకు సభలో వినిపిస్తాడు. ఆ కవితా వాహిని ఎలా సాగిందో వర్ణిస్తూ, జాషువా కవి ఇలాఅంటాడు:

పదముల పొందిక గుఱ్ఱపు
కదనున కెనవచ్చు పద్య గమనము రసము
పదయును స్వభావ శబ్దలత
కదిలించె సఖాంతరాళ కవుల మసంబుల్.

కానీ తన మాట నిలుపుకోలేని ప్రభువు బంగారు నాణేలకు బదులుగా వెండి నాణేలు బహూకరిస్తాడు. నిరాశతో ఇంటికి మరలిన ఫిరదౌసి డబ్బును త్రిప్పి పంపుతూ తన ఆక్రోశాన్ని, మాట తప్పిన ప్రభువు సంకుచితత్వాన్ని, నిందిస్తూ వ్రాసిన తన లేఖను డబ్బుతోపాటు పంపిస్తాడు. తన యవ్వనకాలమంతా షానామా కావ్యచరిత్రకే అంకితం చేసి శక్తి ఉడిగిన ఫిరదౌసి ప్రభువును నిందిస్తూ

ఇంక విషాద గీతముల
కే మిగిలెన్ రసహీనమై మషీ
పంకము నాకలమ్మున న
భాగ్యుడనైతి దయః పటుత్వమునే
గ్రుంకె శరీర మండలము
కొన్నది వార్ధక భూత మీసిరా
శాంకిత బాష్పము ల్పలము
లైనవి ముప్పది యేండ్ల సేవకునే

అంటాడు. అందులోని ఒక్కొక్క పద్యానికి శరీరంలోని ఒక్కొక్క నెత్తురు బొట్టును వెచ్చించానని కవి వాపోతాడు. రాజును నిందిస్తూ కవితా భరితంగా ఫిరదౌసి వ్రాసిన సుమారు పది పద్యాలలో ప్రతిదీ నిజంగా ఒక ఒక ఆణిముత్యం. రాజు తల మీద కప్పురంబు జల్లె సుకవి తలమీద రాజు నిప్పు కణికలు విసరే; అంటాడు జాషువా ఫిరదౌసికి జరిగిన అన్యాయం గురించి చెపుతూ...

సుల్తానును 'ఓ కఱకు తురుష్క భూపతి', అని సంబోధిస్తూ - అల్లాతోడని పల్కి నా పసిడి కావ్య ద్రవ్యమున్ వెండితో జెల్లింపగ దొరకొన్న టక్కరివి:, నీచే పూజితుండైనచో అల్లాకున్ సుఖమే' అని నిందిస్తాడు.

ఆ లేఖ చదివిన రాజు మండిపడి వెంటనే కవిని చంపమని ఆజ్ఞ నిచ్చాడు. ఇక్కడ మనకు కథలో ఆంగ్లకవి 'థామస్ గ్రే వ్రాసిన 'ది బర్డ్' ఖండకావ్యం పోలికలు-ఛాయా మాత్రంగా అగుపిస్తాయి. బ్రిటిష్ చరిత్రకు సంబంధించి అనుశ్రుతంగా వస్తున్న ఒక గాథను "గ్రే" ఈ కావ్య రూపంగా మలిచాడు. వేల్స్ రాజ్యాన్ని కింగ్ ఎడ్వర్డ్ ఆక్రమించినప్పుడు అక్కడ తనకు చిక్కిన కవులందర్ని కడతేర్చమని ఆజ్ఞాపించాడట, తన మీద ప్రజల్ని ఉసిగొల్పే ప్రమాదం లేకుండా, ఆ రాజు ఒకసారి తన అనుచరులతో దగ్గరలోని ఒక లోయలోకి వెళ్లినప్పుడు చనిపోగా మిగిలిన చివరి కవి, రాజును నిలదీసి అభిశంసిస్తాడు.

'పిండారిక ఓడ్' ఛందంలో వ్రాయబడిన ఈ కావ్యంలో ఆ కవి రాజును నిందిస్తూ 'ఎర్రటి మబ్బులు సూర్యుణి శాశ్వతంగా

మరుగున పరుస్తాయనుకున్నావా? ఇప్పుడు మళ్లీ సూర్యుడు ఉదయిస్తాడు. మళ్లీ కవులకు మంచి కలం వస్తుంది' అని రాజుకు తన భవిష్య వాణి వినిపిస్తూ నదిలోకి దూకి ప్రాణత్యాగం చేస్తాడు. మన భారత గాథలలో సైతం బృహత్కథను రచించిన గుణాఢ్యుని గురించి ఇలాంటి కథే ప్రచారంలో ఉంది. ఐతే, రాజుల నిరంకుశత్వాన్ని, తెగడడంలోనూ, కవుల అమరవాణిని అత్యున్నతమైనదిగా పేర్కొనడం వరకు మాత్రమే ఈ రెండు కావ్యాల మధ్య సాన్నిహిత్యం కనిపిస్తుంది. రాజు గారి ఉత్తర్వు, తెలుసుకున్న, కవి ఫిరదౌసి ఎలాగో తన స్వస్థలానికి చేరి తన చివరి రోజులను ఒక అనామకుడిగా తీవ్ర నిరాశ నిస్పృహలతో గడుపుతాడు.

వెళ్ళే ముందు మసీదు గోడపై ఇలా లిఖిస్తాడు కవి.

"ముత్యముల కిక్కమైన సముద్రమునను
పెక్కు మారులు మున్కలు వేసినాడ
భాగ్యహీనుడ ముత్యంబు పడయనైతి

వనధి నన్నుమింగ నోరు విచ్చినది తుదకు" అంత గొప్ప రాజ చరిత్ర గ్రంథాన్ని కృతిగొని చివరికి దానిని రచించిన కవినే మట్టుబెట్టాలనుకున్నాడీ కృతఘ్నుడు అనే ఛీత్కారాలు సుల్తాను గురించి నాలుగు దిక్కుల ప్రజల నోట వినిపించినాయి.

షానామా యను గ్రంథరాజము న కీ క్ష్మాభర్త తా భర్తయై,
పూనెనే శాశ్వతమైన కీర్తిని మకుటం బునే మౌళి ఏ తత్కృతి
గ్లానిన్ గుందు మహాకవిన్ముదుసలిన్ ఖండింప నుంకించి స
న్మానించెన్ భళి, దొడ్డ వాడనుదు సంభాషించె దిగ్దేశముల్.

చివరికి కొందరు సామంతులు రాజుకు హితవు చెప్పారు:

కవి శాశ్వతు డుర్వర నా
రవితారముగా వసించురాజ, మరో
కవితా కన్యకు పతులా
రవితారముగా సహింతురా యువకీర్తుల్?

ప్రశ్చాత్తాపం కలిగి తన వాగ్దానం ప్రకారం ధనం సమకూర్చి ఒంటెలపై పంపుతాడు సుల్తాను. తూర్పునుండి ధనం ప్రవేశిస్తుంటే, పడమటి నుండి ఫిరదౌసి శవం ప్రేతభూమికి చేరుకుంటుంది.

'ఇది నా తండ్రిని కష్టపెట్టిన శరంబు. నీ నీచమైన ధనం నేను 'ముట్ట' నంటూ ఫిరదౌసి కుమార్తె ఆ ధనాన్ని తిరస్కరిస్తుంది. దీంతో మరింత కృంగిపోయి గజనీ ఆ డబ్బుతో 'తూసు' పట్టణంలో ఫిరదౌసి పేర ఒక సత్రం నిర్మిస్తాడు.

దాని శైథిల్యములు నేడు గానబడును...
పారసీకులు, చూచి కన్నీరు పెడుతురు
అట మహమ్మదుగారికి అపయశంబు
నిండు సత్కీర్తి కవికిని నిలచిపోయే.

ఈ కథను జాషువా కవి తీర్చి దిద్దిన వైనం నిరుపమానమైనది.

క్షణము గడచిన దాని వెనకకు
మరల్పసాధ్యమే మానవులకిలా చక్రమందు?
దాటిపోయిననాటి యుగములనాటి చరిత
మరల బుట్టింప కవియే సమర్థుడగును.

అన్న కవి వాక్కును ఫిరదౌసికే కాక జాషువా కవికి గూడా అక్షరసః వర్తిస్తుంది.

ఫిరదౌసి కవిత సారాంశాన్ని కవితామయంగా, కరుణారస పరిప్లావితంగా, అలంకారయుక్తంగా చెపుతాడు జాషువా కవి. తెలుగు కవిత రసజ్ఞులను అలరించినంత కాలం ఫిరదౌసి కావ్యం ఉంటుంది. ఫిరదౌసి కావ్యం ఉన్నంతవరకు ఈ కవికోకిల పేరు అజరామరంగా నిలిచిపోతుంది.

oOo

# ఆకుపచ్చని ఊరు

మహె జబీన్, Hyderabad, AP

ఊరు కల్లోకొచ్చింది
మరిచిపోయిన నారోజుల్ని గుర్తు చేసింది
రమ్మని పిలిచింది
అలల్లా అలుముకుంటున్న జ్ఞాపకాల ఝురిలో
నేను కొట్టుకుపోతున్నాను
ఊరు వెనక్కి పిలుస్తుంది
జ్ఞాపకాలు పలకరిస్తున్నాయి

ఆరోజుల్లో
సజీవంగా బతికిన రోజుల్లో
ఊరు ఎంత బాగుండేది
ఎన్నెన్ని మమతల కోవెలలుండేవి
ఎక్కడికెళ్ళినా నిలువెత్తు ఆత్మీయతల
నడుమ, నేను వుక్కిరి బిక్కిరి అయ్యేదాన్ని
అది నిజంగా ఆత్మల సంబంధం

ఆ జాజి తీగ ఆ మల్లెపందిరి
నాతో పుట్టి పెరిగింది
నేను మాత్రం మరచిపోయానా
ఎన్ని రకాల పూలు పెట్టుకున్నా
నా ఊరి చెట్టుకు పూచిన పూల పరిమళం
నేను పోల్చుకోగలను
ఎన్ని వేల పూలలో అయినా
నా ఊరి పూలను గుర్తుపట్టగలను
మా ఊరిలో వర్షం ఎంత బాగుండేది
అసలు ఊరంతా ఆకుపచ్చగా ఉండేది
ఆపచ్చదనం మీద వర్షం చినుకులు
మెరుగులు దిద్దేవి; ముత్యమై మెరిసేది
చెట్లన్ని ఊగి ఊగి వర్షానికి స్వాగతం చెప్పేవి
మేము వర్షంలో తడిసేవాళ్ళం
కేరింతలు కొట్టేవాళ్ళం

బడి ఎగ్గొట్టి కాగితం పడవలు చేసేవాళ్ళం
వాన మా పడవల్ని మోసుకెళ్ళేది
మా స్వప్నాలకు మల్లే మా పడవలు
చాల దూరం పయనించేవి
బడికి శెలవురోజు
గడ్డివాములు మాకు పూల పానుపులయ్యేవి
గడ్డి వాములమాటున
సినిమా కబుర్లు చెప్పుకునేవాళ్ళం
ఆరోజులు ఎంత బాగుండేవి
అమ్మప్రేమ నిలువెల్లా పరుచుకునేది
పుట్టినరోజులుండేవి; కొత్త బట్టలుండేవి
పండగలుండేవి; ధాన్యముండేది
చుట్టూ స్వర్గముండేది; స్వప్నాలుండేవి
కల చెదిరింది ఊరు మాయమైంది

**Matrimonials................................ Oct'01/Nov '01**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials:
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F01081332:** Telugu brahmin parents invite correspondence from MDs, Residents, MBA, Ph.Ds aged 34-38 yrs for their pretty, fair daughter doing internal medicine residency in Chicago area.

**F01081342**: Telugu brahmin parents invite correspondence from US raised professional men ( 28-32 yrs, at least 5'9" tall )f or their pretty augher, 27 years, 5' 4" tall, doing Ph.D. in Clinical Psychology, US Citizen, email: mchimata @aol.com

**F01081352**: Parents seek alliance for their daughter, 27 yrs, 5'5", US Citizen, working as a manager for a major consulting firm, from 28 - 33 yrs well educated professional south indian brahmins, preferabley US Citizen or permanent residents.

**F01081362**: Brother invites alliance for his sister - divorcee, 36, 5' 1", fair &b good looking, has a 7yr old son. Green Card holder, HR Manager for a computer firm - from well settled Telugu brahmin, 40-45 yrs. Call Venkat at (770) 448-6900 or email: krishnakella@usa.net

**F01101371:** Looking for a well-educated Telugu speaking Vaishanvite/Brahmin boy for 26 yr old girl, 5'5", Kaushika Gothram and pusuing Master's degree Information Systems in USA.. email: madhu_vinjamur@yahoo.com.

**M01081062:** Enquiries invited from American Raised Working Brides for american raised MBA groom, 33 yrs, 5'3" tall. Brides living or close to Atlanta, GA, Phoenix, AZ or Dallas, TX need to reply. Parents speak Kannada/Telugu. The bride need not speak any Indian languages. Call evenings at (972) 458-7275.

**M01081072:** Seeking alliance by doctor parents for our son, doing fellowship, innocent issueless divorcee (no obligations, no children), good looking 5' 9 1/2" tall, 150 lbs, from US educated Telugu girls with professional degree, Aged 24-28 yrs. Please contact (440) 258-7741.

**M10101081:** Correpspondence invited from professional women for a Telugu Brahmin attorney, 34, 5'8", US citizen, physically fit and handsome, working for a major law firm in New York City. email: banlak@aol.com

తెలుగు జ్యోతి లో ప్రచురించబడే రచనల గురించి, పత్రిక గురించి మీ అభిప్రాయాల్ని, సలహాల్ని దయచేసి ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయండి.
**Editor, Telugu Jyoti**
**1 Woodlake Drive,**
**Pisacataway, NJ 08854**

**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:__________

Name:__________

**New Adress**: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

**Old Address**: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

## Butter

Its colour is white and
White indicates purity
It is soft and softness denotes the heart
It is tasty, Taste stands for the nicety
And refinement that lies in speech

Butter has the tendency to melt
Melting signifies a soft
And sympathetic heart
Melted butter or ghee
Can be used for lighting lamps

Our heart should be a lamp
And our feelings its wick
Our compassion should be ghee
That is poured in the lamp for lighting
Let us light such a lamp
And spread light eternal
Let Kannan's grace be to the full!

**- Respected Mathili R. Saraswathi also known as "Akka", Chennai**

(The followers of "Akka" started Nandalala Group who organizes music concerts of budding artistes every month in the NJ)

## ఎందుకు నా జీవితం ?

ఎందుకు నా జీవితం ?
ఎందుకు ఈ జీవితం.......... ? ॥ఎందుకు॥
ముందుగతీ గననిదీ
ఎందుకూ కొరగానిదీ ॥ఎందుకు॥
అర్థమూ పర్థమూలేక వ్యర్థమైన జీవితం
వ్యర్థము, వ్యర్థము, పరమార్థమెరుగని జీవితం ॥ఎందుకు॥
సత్యమును మాటాడనైతి
స్వార్థమును విడనాడనైతి
పాపినై బల్ కపటినై
మెహెరు బాటను నడువనైతి ॥ఎందుకు॥
మెహెరునీ గననైతినీ
మెహెరునీ విననైతినీ
మెహెరుకై మననైతినే
మందమతినైపోతినే ॥ఎందుకు॥
మెహెరునీ ప్రేమించనైతి
మెహెరునీ సేవించనైతి
శివ జీవితమ్మే కోరినా
శవ జీవితమ్మై పోయెనే ॥ఎందుకు॥

మంత్రవాది శ్రీరామమూర్తి
Edison N.J.


# COSMIC GRANITE & MARBLE INC.

145 Division Street, Elizabeth NJ 07201
*Tel:* (908) 289 5005 *Fax:* (908) 289 5006
*Toll Free:* 1-866- 9 COSMIC; *Website*: www.cosmicgranite.com

***!! BUY DIRECT FROM IMPORTER/ WHOLESALER FOR SUBSTANTIAL SAVINGS !!***

**VARIOUS SIZES OF TILES AND SLABS AVAILABLE IN STOCK**
***Granite *Marble *Travertine *Slate**
***Limestone *Tumbled Marble *Onyx**
***Ceramic *Porcelain**

Kitchens, Baths, Fireplaces, Countertops,Wall Panels & Tables
*Residential & Commercial projects undertaken*

***Visit our conveniently located showroom / warehouse***
*Open Monday thru Friday; Call for Saturday appointments*

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



**What is ICPC?**

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054



# మనకు బుద్ధి లేదు... శుద్ధి లేదు!!



మనకు (కొందరికి) బుద్ధి లేదు ...
మన (ఎందరికో) మనస్సుకు శుద్ధి లేదు ...

- ఏనాటి నుంచో ... ఈ నాటికీ కట్నం
పిశాచిని, నిరశిస్తునే వుంటాం,
ఇసుమంతైన రాదు మార్పు, కలగదు ఏ చేర్పు...
కావ్యాలు, కథలు, గేయాలు, వ్రాస్తాం,
చదివి ఓ హో!... ఆహా!! అంటాం,
ఆ సాయంత్రం... అమ్మాయి పెళ్లిచూపులలో
ఆ పిశాచిని, తాంబూలమిచ్చి... మరీ ఆహ్వానిస్తాం
మనకు (?) బుద్ధి లేదు...
మన (?) మనస్సుకు శుద్ధి లేదు ...

స్త్రీ పరాశక్తి, మాతృశ్రీగా వర్ణిస్తాం...
ఆడపడుచులనాదరించాలని అంటూనే
ఓ ఆడది ఒంటరిగా కనబడగానే,
అదేం తెగులో మీద పడ్తాం
...మనకు (?) బుద్ధి లేదు...
మన (?) మనస్సుకు శుద్ధి లేదు ...

- లంచం వద్దు, స్కాంలు వద్దు, హవాలాలు
అస్సలే వద్దు... దోషులను శిక్షిస్తాం అంటూ లెక్చర్లు దంచుతాం,
ఓట్లు గుంజుతాం... కుర్చీలో కూర్చోడానికే...
లంచం ఇస్తాం , కూర్చోగానే వక్రబుద్ధితో
చేతిని, బల్లక్రిందకే జాపుతాం
మనకు (?) బుద్ధి లేదు...
మన (?) మనస్సుకు శుద్ధి లేదు ...

- రోదసిలోకి పోతేనేమి, సర్వ శాస్త్ర విజ్ఞానంలో ఆరితేరితేనేమి,
మడిసి పుట్టుకా పుడితేనేమి... మనిషికో మంచిమాట,
పశువుకో కొరడా దెబ్బ అన్న నానుడి,
మనకు సమయానికి గుర్తు రాకపోతే...!
మనకు (?) బుద్ధి లేదు...
మన (?) మనస్సుకు శుద్ధి లేదు ...

ఇకనైన మనం మారుదాం, మన తోటివారిని మారుద్దాం...
మన బుద్ధికి పదును పెడ్దాం, మన మనస్సును శుద్ధి చేద్దాం!

తురగా ఎస్. చలం
MUMBAI, MAHARASHTRA

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- ♦ **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:

  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- ♦ We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- ♦ Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

- ♦ H 1B - Visa processing.
- ♦ H 1B transfers / conversion to H 1 B for the qualified.
- ♦ **Green card** processing for right candidates.
- ♦ Attractive referral fee.
- ♦ **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

Member ASTA American Society of Travel Agents

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**

U.S. Tours & Travels, 3-6-462/9, Street No. 5, 2nd Floor
**Himayatnagar, Hyderabad - 500 029, India**
**P: (040) 658-9002, F: 9112, email: ustt1@** hotmail.com
**Shashidhar Sirkonda, Managing Director**

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative